



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 254, పేజీలు - 08

సోమవారం, జనవరి 27, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణలో పథకాల జాతర



### - 4 పథకాలు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**- ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? అంటూ ఆగ్రహం**

**- ఆదివారం రాత్రి నుండే రైతు ఖాతాల్లో నగదు జమ - కేసీఆర్, కేటీఆర్‌పై రేవంత్ సెటైర్లు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇచ్చిన హామీలను తాము అమలు చేస్తున్నామని ఇందుకు ప్రజలకు తమకు అండగా ఉండాలన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులను అందించారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజా పాలనలో మరో ముందడుగు వేస్తూ ఈ నాలుగు పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి నుంచి రైతుల



ఖాతాల్లో నగదు జమ అవుతుందని సీఎం రేవంత్ చెప్పారు.
ఎంతో మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారన్నారు సీఎం రేవంత్. 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు, అమెరికాలో చదివిన కేటీఆర్‌కు రేషన్ కార్డులు ఇవ్వాలని తెలియదా? అని ప్రశ్నించారు.

2లో..

## ఢిల్లీలో ఘనంగా 76వ
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో గుర్రపు బగ్గీలో కర్తవ్య పథ్‌కు చేరుకోగా, ప్రధాని మోదీ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హోం, రక్షణ సహా కేంద్ర క్యాబినెట్

2లో..

## రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగంపై అప్డేట్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చేందుకు గాను హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డును ప్రాజెక్టును నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ భాగాలుగా మ్మొత్తం 350 కి.మీ పరిధితో రహదారిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు దాదాపు 40 కి.మీ దూరంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. ఇప్పటికే 161 కి.మీతో నిర్మిస్తున్న ఉత్తర భాగానికి కేంద్రం టెండర్లు ఆహ్వానించింది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇక దక్షిణ భాగం పనులకు

2లో..

## విజయవాడలో ఘనంగా
# రిపబ్లిక్ డే వేడుకలు

### - జాతీయ పతాకం ఆవిష్కరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ (ప్రశ్న న్యూస్) విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న 76వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు సాయుధ దళాల గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. పోలీస్, ఎన్‌సీసీ, స్కౌట్ కవాతు మధ్య ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం రిపబ్లిక్ డే ప్రసంగాన్ని చదివి వినిపించారు. ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మంత్రులు, సీఎస్ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు. ఈ గణతంత్ర దినోత్సవాల్లో శకటాల ప్రదర్శన ఆకర్షణగా నిలవనుంది. వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. జెండాను ఆవిష్కరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని గవర్నర్



తెలిపారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు.

2లో..

## పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన గవర్నర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ సహా అన్నీ రాష్ట్రాల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించిన గవర్నర్ తెలంగాణలోని ప్రజా ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి, సంస్కృతికి పెద్దపీట వేస్తోందని వ్యాఖ్యానించారు. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించినట్లు చెప్పారు. వ్యవసాయాన్ని రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నముకగా మార్చి ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే 25 లక్షల మందికిపైగా రైతుల రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు రైతుభరోసా అందిస్తోందని.. వ్యవసాయకూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. సన్నరకం బియ్యానికి రూ.500 బోనస్ అందించినట్లు తెలిపారు. ఉచితబస్సు రవాణాతో మహిళలకు



రూ.4,500 కోట్లు ఆదా అయిందని గృహజ్యోతి పథకాన్ని 50 లక్షల పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు చెప్పారు.

2లో..

## జగన్ సమర్థతకు
# బీజేపీ పరీక్ష

### - నో కాంప్రమైజ్, హిస్టరీ రిపీట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వైసీపీ లక్ష్యంగా కూటమి నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు. కూటమి పార్టీల్లోనూ లెక్కలు మారుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూనే సొంతంగా బలోపేతం కావటం పైన ఫోకస్ చేసింది. ఇందు కోసం కొత్త స్కెచ్ సిద్దం చేసింది. దశల వారీగా ప్లాన్ అమలుకు సిద్దం అవుతోంది. ఈ పరిస్థితులు జగన్ సమర్ధతకు పరీక్షగా మారుతున్నాయి. పార్టీ ఆవిర్భావ వేళ చోటు చేసుకున్న పరిస్థితులు రిపీట్ అవుతున్నట్లు కనిపిస్తోంది.

### - మారుతున్న లెక్కలు

ఏపీలో ప్రస్తుతం జగన్ లక్ష్యంగా రాజకీయం సాగుతోంది. ఏపీలో కూటమిలో ఉన్న బీజేపీ, జనసేన వచ్చే ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు

2లో..

## తెలుగు రాష్ట్రాల్లో ఆహ్లాదకరంగా 'ఎట్ హోం'

### - హాజరైన సీఎంలు, అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని రాజ్ భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం ఘనంగా సాగింది. తెలంగాణలోని రాజ్ భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమం ఆహ్లాదంగా సాగింది. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అటు, విజయవాడలోని రాజ్ భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్,



అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్యనేతలు హాజరయ్యారు. ఆహ్లాదకర వాతావరణంలో ఈవెంట్ సాగింది.

## వర్సిటీలపై కేంద్రం పెత్తనాన్ని
# చూస్తూ ఊరుకోం

**- హైదరాబాదులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీని సందర్శించిన రేవంత్ రెడ్డి**

**- 32 ఏళ్ల తర్వాత ఓ సీఎం వర్సిటీని సందర్శించడం ఇదే ప్రథమం**

**- కేంద్రంపై మండిపడిన రేవంత్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రాల పరిధిలో ఉండే విశ్వవిద్యాలయాలపై పెత్తనం చెలాయించాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను చూస్తు ఊరుకోబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులతో మాట్లాడాలని భావిస్తున్నట్టు చెప్పారు. 32 ఏళ్ల తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ ఘనత అందుకున్నారు. హైదరాబాదులోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో

2లో..

## హుస్సేన్ సాగర్‌లో అగ్నిప్రమాదం

### - రెండు బోట్లు దగ్ధం, ప్రయాణికులు సేఫ్



హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజా వద్ద ఆదివారం రాత్రి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన భారతమాతకు మహా హారతి కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది.

2లో..

## పన్నుల బారి నుంచి మనల్ని మనం కాపాడుకుందాం

### - అరవింద్ కేజ్రీవాల్ సంచలనం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి ప్రతాక స్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల సమరానికి సమాయాత్తం అయ్యాయి. హోరాహోరీగా



2లో..

# ఢిల్లీలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంత్రులతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు హాజరయ్యారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో హాజరయ్యారు. స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్ (సువర్ణ భారతం: వారసత్వం, అభివృద్ధి) అనే థీమ్‌తో ఈ సారి వేడుకలను నిర్వహిస్తుండగా ఈ ఏడాది రిపబ్లిక్ పరేడ్‌లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు, సంస్థలకు చెందిన మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. వీటితో పాటు దాదాపు 5వేల మంది కళాకారులు నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఇక త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని ప్రదర్శించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తి కావడంతో ఈ సారి మరింత ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.

### - దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు

ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు మనం అద్భుతమైన గణతంత్ర వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. రాజ్యాంగాన్ని రూపొందించి మన అభివృద్ధి ప్రయాణం ప్రజాస్వామ్యం, ఐక్యత, గౌరవంపై ఆధారపడేలా మార్గాన్ని నిర్దేశించిన మహనీయులందరికీ నివాళులర్పిస్తున్నాను అని మోదీ తన ఎక్స్ పోస్ట్ లో రాశారు. ఆయనతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నేతలు రిపబ్లిక్ డే విషెస్ చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

### - కట్టుదిట్టమైన భద్రత

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు సజావుగా జరిగేలా ఎర్రకోట చుట్టూ వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలు, నగర ప్రజల అవసరార్థం అంతటా 35 హెల్ప్ డెస్క్ లు, నగరం చుట్టూ దాదాపు 15వేల మంది పోలీసులు మోహరించారు. 6 అంచెల తనిఖీతో పాటు యాంటీ-డ్రోన్ సిస్టమ్స్, ఆర్మీ హెలికాప్టర్లతో భద్రతను కట్టుదిట్టం చేశారు. భద్రత కారణాల రిత్యా వేడుకలకు వచ్చే అతిథులకు క్యూఆర్ కోడ్‌ల ద్వారా ప్రవేశం కల్పించారు. ఇందుకోసం ముందే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో టిక్కెట్లు ఇచ్చారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జనవరి 29న విజయ్ చౌక్‌లో జరిగే బీటింగ్ రిట్రీట్‌తో ముగుస్తాయి.

## రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగంపై అప్డేట్

సంబంధించి తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. ఆర్థిక నిర్వహణ, ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్, వ్యూహాత్మక రోడ్డు మ్యాప్ డిజైన్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సలహాలు, సూచనలు అందించడానికి రేవంత్ సర్కార్ తాజాగా మరో కన్సల్టెన్సీ సంస్థ కోసం టెండర్లను పిలిచింది. కన్సల్టెన్సీ సంస్థలు బిడ్లను సమర్పించడానికి ఫిబ్రవరి నెల 25న మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం కల్పించారు. ఇందులో రీజినల్ రింగు రోడ్డు దక్షిణభాగం నిర్మాణానికి కావాల్సిన నిధులను ఏ విధంగా సమకూర్చుకోవాలి.? ఏ విధంగా ఖర్చు చేయాలి.? తదితర అంశాలతో పాటు సౌత్ పార్ట్ రోడ్డు మ్యాప్, ఇరువైపుల రోడ్డు ఎలైన్‌మెంట్ ఎలా ఉండాలి.? భూసేకరణ అంశాలు, వీటి పర్యవేక్షణ కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు.? వంటి బాధ్యతలను ఎంపికైన కన్సల్టెన్సీ సంస్థకు ప్రభుత్వం అప్పగించనుంది. ఉత్తర భాగం పనులకు సమాంతరంగా దక్షిణ భాగం పనులను కూడా చేపట్టేందుకు సర్కార్ సిద్ధమైంది. గతేడాది డిసెంబరు 28న ఉత్తరభాగం పనులను చేపట్టడానికి కేంద్రం టెండర్లను ఆహ్వానించింది. ఈ పనులను ఐదు ప్యాకేజీల్లో డిసైడ్ అయ్యారు. నాలుగు వరుసల రహదారితో గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా ఈ రోడ్డును భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అభివృద్ధి చేయనుంది. ఈ టెండర్లకు ఫిబ్రవరి నెల 14 వరకు బిడ్‌లను దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. అదే నెల 17న బిడ్లను తెరవనున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయితే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తరభాగం పనులు వెంటనే ప్రారంభమవుతాయి. కేంద్రం చేపట్టే ఉత్తరభాగం పనులకు సమాంతరంగా దక్షిణభాగం పనులను కూడా తామే చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అందులో భాగంగానే తాజాగా కన్సల్టెన్సీ టెండర్లను పిలిచినట్లు తెలుస్తోంది. కాగా, ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. 60 శాతం వరకు పట్టణీకరణ పూర్తవుతుందని సర్కార్ భావిస్తోంది.

## విజయవాడలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా చేసినట్లు అబ్దుల్ నజీర్ స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ ప్రభుత్వ నినాదమని చెప్పారు. ఈ స్వర్ణాంధ్ర 2047 విజన్ సాధించడం కోసం 10 సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని గవర్నర్ తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌పై అప్పుల భారం ఎక్కువగా ఉందని గవర్నర్ తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు మంచి మెజారిటీ ఇచ్చారని అది ఒక చారిత్రాత్మక విజయమని కొనియాడారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం 7 శ్వేతపత్రాలు విడుదల చేసిందని ఆర్థిక క్రమశిక్షణ ఉండాలనే ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్‌కు రకాలుగా సహకారం అందుతోందని తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ కోసం 10 సూత్రాల ప్రణాళికలు రచించి ముందుకు వెళ్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వర్గంలో అభివృద్ధి ఉండాలని పేదరికం లేని సమాజంపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన ప్రధాన సమస్య అని పేర్కొన్నారు.

కోస్తా తీరాన్ని అంతర్జాతీయ సరిహద్దుగా సమన్వయం చేసుకుని అభివృద్ధిపై దృష్టి పెడుతున్నట్లు వెల్లడించారు. అందరికి మంచి నీరు, జీవన ప్రమాణాలు పెంచడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్‌తో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. హ్యాపీ సండే పేరుతో ప్రజలకు ఆహ్లాద పరిచే కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు గవర్నర్ వెల్లడించారు. పోలవరం ప్రాజెక్ట్ ప్రజల జీవనాడి అని 2026 చివరి నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. నదుల అనుసంధానం ఒక గేమ్ ఛేంజర్ అని ప్రకృతి వ్యవసాయానికి ఆంధ్రప్రదేశ్ ఒక హబ్‌గా మారుతుందని వెల్లడించారు. ఏఐ ఐవోటి డ్రోన్, రోబోటిక్ శాటిలైట్ టెక్నాలజీ సహాయంతో అభివృద్ధిపై దృష్టి పెడతామని రిపబ్లిక్ డే ప్రసంగంలో గవర్నర్ చెప్పుకొచ్చారు.

## పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్ డే వేడుకలు

యువత సాధికారత కోసం కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లోని సైనికుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. సైనికుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ట్విట్టర్ వేదికగా తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్స వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల మన గణతంత్ర ప్రస్థానం ప్రపంచ ప్రజాస్వామ్యానికి ఆదర్శమని అన్నారు.

### - స్వాతంత్ర్య ఫలాలు ప్రతి గడపకూ చేరాలి

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి గడపకూ చేరిన నాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చినవారవుతామని ఓ ప్రకటనలో తెలిపారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ధన్యవాదాలు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాద మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనుదాం.' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ భవన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత మధుసూదనాచారి పతాకవిష్కరణ చేశారు.

## హుస్సేన్ సాగర్‌లో అగ్నిప్రమాదం

ఈ వేడుకల్లో భాగంగా హుస్సేన్ సాగర్‌లో బోట్లలో బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలోనే అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో హుస్సేన్‌లో రెండు బోట్లు మంటల్లో కాలిపోయాయి. కాగా, ప్రమాద సమయంలో ఈ రెండు బోట్లలో మొత్తం 15 మంది ఉన్నట్లు తెలిసింది. అయితే, అగ్ని ప్రమాదం సంభవించడంతో వారంతా బోట్ల నుంచి దూకేయడంతో వారంతా సురక్షితంగా బయటపడ్డారు. కాగా, బోట్లలోని మంటలను సహాయక బృందాలు అదుపులోకి తీసుకొచ్చాయి. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆస్పత్రికి తరలించి చికత్స అందిస్తున్నారు. భారత మాతకు మహా హారతి కార్యక్రమం ముగిసే సమయంలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. భరతమాత మహా హారతి కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, బీజేపీ ఎంపీలు, నేతలు, ప్రముఖ సినీ దర్శకుడు ఎంఎం కీరవాణి, నాగఫణి శర్మ తదితరులు హాజరయ్యారు. గత కొద్ది సంవత్సరాలుగా భారత మాత మహా హారతి కార్యక్రమాన్ని జనవరి 26న కిషన్ రెడ్డి నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## జగన్ సమర్థతకు బీజేపీ పరీక్ష

వేస్తున్నాయి. ముందుగా వైసీపీ పైన కూటమి పార్టీలు గురి పెట్టాయి. తాజా ఎన్నికల్లో జగన్ పార్టీ దాదాపు 40 శాతం ఓట్లను దక్కించుకుంది. ఇక, మూడు పార్టీలుగా కలిసి పోటీ చేసిన కూటమి నేతలు తాజా రాజకీయ సమీకరణాలతో అప్రమత్తం అవుతున్నారు. ప్రభుత్వం పైన క్షేత్ర స్థాయి నివేదికలను తెప్పించుకుంటున్నారు. సొంతంగా తాము ఎదగటానికి బలం పెంచుకోవటానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్నారు. అదే టైం లో వైసీపీని దెబ్బ తీసేందుకు చంద్రబాబు తన వ్యూహాలకు పదును పెట్టారు.

### - సమర్థతకు పరీక్ష

వైసీపీలో జగన్ తన వారిగా నమ్ముకున్న బాలినేని, సాయిరెడ్డి లాంటి వారు బయటకు వెళ్లారు. ఇతర మార్గాల్లోనూ జగన్ ను ఇబ్బంది పెట్టేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. దీంతో, పార్టీ భవిష్యత్ పై కేడర్ లో డైలమా కనిపిస్తోంది. అదే సమయంలో జగన్ గత చరిత్ర పోరాటం గుర్తు చేసుకుంటున్న వారు తమ పార్టీ అధినేత పైనే నమ్మకంతో కనిపిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం వేళ చోటు చేసుకున్న పరిణామాలను ప్రస్తావిస్తున్నారు. కానీ,అప్పుడు జగన్ తన చెల్లి, తల్లితో పాటుగా సాయిరెడ్డి వంటి వారు మద్దతు పూర్తిగా ఉంది. ఇప్పుడు వీరు దూరమయ్యారు. ఓటమి తరువాత పార్టీ నేతల పై కూటమి పార్టీలు గాలం వేస్తున్నాయి.

### - జగన్ నిర్ణయం

ఇక, ఇప్పుడు జగన్ ముందున్న ప్రత్యామ్నాయం ఏంటి. తాజాగా సాయిరెడ్డి నిర్ణయం వేళ జగన్ పార్టీ ముఖ్య నేతలతో చర్చలు చేసినట్లు సమాచారం. రాజకీయంగా ఎన్నో విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్న అంశాన్ని జగన్ గుర్తు చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్న వారి ఒత్తిడిని అధిగమించి ముందుకు వెళ్దామని నిర్దేశించారు. ఇందు కోసం ఫిబ్రవరి 3, 4 తేదీల్లో పార్టీ ముఖ్యులతో జగన్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఇక జిల్లాల పర్యటనలు వెంటనే ప్రారంభించాలని డిసైడ్ అయ్యారు. గతంలో తరహాలోనే పోరాట స్ఫూర్తితోనే ముందుకు వెళ్దామని నిర్దేశించారు. దీంతో, రానున్న రోజుల్లో వైసీపీ కేంద్రంగా చోటు చేసుకొనే పరిణామాలు జగన్ నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## పన్నుల బారి నుంచి మనల్ని మనం కాపాడుకుందాం

ప్రచారాన్ని సాగిస్తోన్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. అదే నెల 8వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ నెల 10వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల పర్వం సైతం ముగిసింది. మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ముఖ్యమంత్రి ఆతిషి సహా 96 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదివరకే తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఈ ఎన్నికల బరిలో దిగారు. కల్కాజీ నుంచి ఆతిషి పోటీలో ఉన్నారు. అల్కా లంబా, పూజా బల్యాన్, రేఖా గుప్తా, పూనం శర్మ వంటి వివిధ పార్టీల మహిళ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. మరోసారి కేంద్ర బడ్జెట్ అంశాన్ని ప్రస్తావించారు. గతంలోనూ ఆయన బడ్జెట్‌పై కేంద్రాన్ని నిలదీసిన విషయం తెలిసిందే. సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న మధ్య తరగతి ప్రజలు లెక్కలేనని పన్నులను చెల్లించాల్సి వస్తోందని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. బడ్జెట్ సమర్పణ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో ఇదే విషయంపై మరోసారి మాట్లాడారు కేజ్రీవాల్. ఢిల్లీని రక్షించుకోవడానికి ఈ ఎన్నికలను ఒక ఆయుధంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందంటూ తాను గతంలో చెప్పానన, కేంద్రం ఇష్టారాజ్యంగా విధిస్తోన్న పన్నుల వల్ల ఇప్పుడు దేశ రాజధానిని మాత్రమే కాకుండా యావత్ దేశాన్నే కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. తన కడుపు నింపుకోవడానికి ఓ పేదవాడు ఏ నిత్యావసర వస్తువును కొన్నా.. దానికి పన్నును చెల్లించాల్సిన దుస్థితి ఈ దేశంలో నెలకొని ఉందని కేజ్రీవాల్ చెప్పారు. పన్నుల రూపంలో కేంద్రం వసూలు చేస్తోన్న లక్ష కోట్లకు పైగా నిధులు ఏమౌతున్నాయని నిలదీశారు. పన్నుల రూపేణా అందే నిధుల కేటాయింపులో కేంద్రంలో అధికారంలో ఉండే ఏ ప్రభుత్వమైనా సాధారణంగా విద్య, వైద్యం, విద్యుత్, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తుంటుందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మాత్రం తనకు అత్యంత నమ్మకస్తులైన పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు రుణాలను చెల్లించడానికి ఖర్చు పెడుతోందని అన్నారు. ఆ రుణాలను కేంద్రమే మాఫీ చేస్తుంటుందని గుర్తు చేశారు. ఇవి ఆప్- బీజేపీ మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదని, రెండు సిద్ధాంతాల మధ్య ఏర్పడిన పోరాటమని అభివర్ణించారు కేజ్రీవాల్. ఎవరిని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 5వ తేదీన జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

## వర్సిటీలపై కేంద్రం పెత్తనాన్ని చూస్తూ ఊరుకోం

పాటు కొత్తగా నిర్మించనున్న మూడు భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, యూజీసీ ముసుగులో వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకోవాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తూ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్రాల వర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలని చూడటం సాంస్కృతిక దాడిగా అభివర్ణించారు. ఈ విషయంలో మేధావులందరూ ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. "కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా చేసే ప్రయత్నాలపై సమష్టిగా కొట్లాడుతామని ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కుట్రను మాపై దాడిగానే భావిస్తాం. ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలి. ఒక్కొక్కటిగా ఇలా చేస్తూపోతే చివరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ లు కేవలం పన్నులు వసూలు చేసుకునే సంస్థలుగా మిగిలిపోతాయి. కొన్నేళ్లుగా విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్న మరుక్షణం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చానో విశ్వవిద్యాలయాల వీసీల నియామకానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చాను. వర్సిటీ వీసీల నియామకంలో సామాజిక న్యాయం అనే కోణానికి కూడా ప్రాధాన్యతనిచ్చాం. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉస్మానియా యూనివర్సిటీకి దాని చరిత్రలో ఏ రోజూ ఒక దళిత సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి వైస్ ఛాన్సలర్ గా నియమించబడలేదు. ఆ సామాజిక వర్గం నుంచి విద్యావేత్తను వీసీగా నియమించాం. విశ్వవిద్యాలయాల పునర్నిర్మాణం జరగాలి. మన కళ్ళ ముందే వాటి ప్రతిష్ఠ దిగజారుతుండడం చూస్తూ ఊరుకుంటే మనం ఈ సమాజానికి అన్యాయం చేసిన వాళ్ళమవుతాం. ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరాలు తెప్పించుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారు. అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలన్న ఆలోచన చేస్తున్నాం. వర్సిటీల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలన్న ఆలోచన ఉంది" అని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్లు, మేధావులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పథకాల జాతర

రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారన్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కు మధ్య ఉందని సీఎం రేవంత్ అన్నారు. రైతులకు ఉచిత కరెంట్?ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు సీఎం రేవంత్. పేదలకు ఇళ్లు అంటే వైయస్సార్ గుర్తుకు వస్తారన్నారు. పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఉద్యోగాలిచ్చామని తెలిపారు. కాళేశ్వరం కూలినా లక్ష ఎకరాలకు పైగా పంట పండిందన్నారు. అయినా, రైతులందరికీ బోనస్ గా రూ. 500 ఇచ్చామని సీఎం రేవంత్ తెలిపారు.
తాము ఫాంహౌస్‌లో ఉండి పాలన చేయడం లేదని మాజీ సీఎంను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తమకు ప్రజలే రాజులు అని ప్రజల దగ్గరికే మంత్రులు, అధికారులు వస్తారని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. అధికారం ఉంటేనే వస్తారా? అని నిలదీశారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ పదవులు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు. తన కుటుంబంలో మాత్రం తాను ఎవరికీ పదవులు ఇవ్వలేదని చెప్పారు. కేసీఆర్ ఎలాగైనా కొడంగల్‌ను ముంచాలని చూస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమల స్థాపన కోసం అధికారులు వెళితే.. దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. గుడులు, బడులకు రేవంత్ కుటుంబం భూములు, డబ్బులు ఇచ్చిందని చెప్పారు. తాము ఎవరి దగ్గర డబ్బులు ఆశించలేదన్నారు. కొడంగల్‌లో ఏ సమస్య వచ్చినా.. తన సోదరుడు తిరుపతి రెడ్డి ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఏ పదవి ఆశించకుండా తిరుపతి రెడ్డి ప్రజా సేవ చేస్తున్నారని తెలిపారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసుకొందామని పిలుపునిచ్చారు. చిల్లర వివాదాలు వద్దన్నారు. పదివేల కోట్లను పేద రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు. వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. పథకాలు అమలు చేయాలంటే ప్రజలంతా అండగా ఉండాలన్నారు.

## బోయిన్ పల్లి ఏఎంసీలో ఇక అంతా "ఆనందమే"



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల లో ఉన్న ఖాళీలను భర్తీ చేసిన ప్రభుత్వం, అరకొరగా మిగిలిన వాటిలో ఉన్న కమిటీలను ఆపిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కొంతమేర ఖాళీలు ఉన్న వాటిని భర్తీ చేస్తూ,192 వ్యవసాయ మార్కెట్ యార్డు లలో దాదాపు పూర్తి చేసిన ప్రభుత్వం ఇటీవల యుద్ధ ప్రాతిపదికన రెండు రోజుల క్రితం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిగిలిన ఖమ్మం మార్కెట్ యార్డుతో పాటు బోయిన్ పల్లి ఏఎంసి రెండు కమిటీలను అధికారికంగా ప్రకటిస్తూ మంత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆసియాలోని అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ (బోయిన్ పల్లి ఏ ఎం సి) 2000 డిసెంబర్ 21న మోండా మార్కెట్ నుండి బోయిన్ పల్లిలో నూతనంగా మార్కెట్ యార్డును ప్రారంభించిన విషయం అందరికి తెలిసిందే. వ్యాపార సముదాయాలు నిర్వహించడానికి 175 దుకాణాలతో వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేస్తూ, అలాగే 39 గ్రెయిన్ షాపులతోపాటు మార్కెట్ యార్డు నెలకొల్పబడింది. సగటును ఒక రోజుకు 25 వేల టన్నుల కూరగాయలు 17 రాష్ట్రాల నుండి వివిధ రకాల కూరగాయలు దిగుమతి అవుతాయి. ఏట వార్షిక ఆదాయం 17 కోట్ల పై మాటే ఉంటుందని విశ్వసనీయ సమాచారం. అది గాక దేశ ప్రధాని నరేంద్ర మోడీ బయో గ్యాస్ కేంద్రంపై ప్రశంశాల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. అలాగే ఈ బయోగ్యాస్ కేంద్రాన్ని కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన వ్యవసాయ శాఖ ప్రతినిధులు పలు సందర్భాలలో సందర్శించి బయో గ్యాస్ కేంద్రం గురించి వివరాలు తెలుసుకొని కర్ణాటకలోని వ్యవసాయ మార్కెట్ యార్డులలో ఇదే తరహా ప్లాంటు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇలాంటి అద్భుతమైన బోయిన్ పల్లి మార్కెట్లో కమిటీలో చోటు దక్కించుకునేందుకు అధికార పార్టీకి చెందిన ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులు పోటీ ఎక్కువ కావడంతో గత ఎనిమిది మాసాల నుండి ఈ విషయాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతూ రెండు మూడు పర్యాయాలు జాబితాలను మారుస్తూ ఐదు మండలాలకు చెందిన వాళ్లకి చోటు కల్పిస్తూ చర్చల అనంతరం చోటు కల్పించారు.

### పట్టు వీడని విక్రమార్కుడు మైనంపల్లి:

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, అధికార పార్టీకి చెందిన కీలక నాయకుడు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం తన ప్రధాన అనుచరులకు పలు కమిటీలలో చోటు కల్పించడానికి ఎన్నో రకాలుగా కృషి చేసిన విషయం తెలిసిందే. ఎన్నో అవాంతరాలు వచ్చినప్పటికీ కాలయాపన జరిగినా పట్టు వీడని విక్రమార్కుడి మాదిరిగా తన అనుచరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. తనకు రాజకీయంగా గురువైన మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేసిన కృషికి కృతజ్ఞతా భాగంగా పేరు నిలబెడతామని బోయిన్ పల్లి ఏఎంసీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు పేర్కొన్నారు. బోయిన్ పల్లి మార్కెట్లో గతం కంటే భవిష్యత్తులో విభిన్నంగా అభివృద్ధితోపాటు ట్రేడర్స్ సాధకబాధకాలను పరిగణలోకి తీసుకుని దశలవారీగా వారి సమస్యలకు చెక్ పెడతానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యంగా మౌలిక సమస్యల పట్ల తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నట్లు వాటిని కూడా వీలైనంత తొందరలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### నూతన బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ జాబితా వివరాలు:

ఆనంద్ బాబు..చైర్మన్ దుడ్డు దేవేందర్..వైస్ చైర్మన్
కమిటీ సభ్యులు సాయి శరత్ సంతోష్ కుమార్ సంతు సి.ఎం.రామన్ కృష్ణ రెడ్డి దుర్గేశ్ గౌడ్ ఆకాశ్ రెడ్డి అజాజ్ పాషా నల్లొల్ల రాజేందర్ అస్లామ్ సోఫి గౌతం ప్రభాకర్‌జి హైదరాబాద్ డిసిసిబి చైర్మన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి.

## ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులది కీలక పాత్ర

- ఎమ్మెల్యే వివేకానంద



హైదరాబాద్ : ప్రజా సంక్షేమంలో పాలకులతో పాటు అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. రిపబ్లిక్ వేడుకలు పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వ్యాప్తంగా ఆదివారం మూడు రంగుల జెండా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే కె.పి వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణల ద్వారా నేడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులపై ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిల్స్ ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే దూలపల్లి పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ గరిసె నరేందర్ రాజు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో టి కృష్ణ తోపాటు పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

## స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ముందు రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్న అమీర్ ఖాన్

మిస్టర్ ఫర్‌ఫెక్ట్, బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నాడు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన అమీర్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండాను ఆవిష్కరించగా.. వారితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు ఆమీర్. 2022లో లాల్ సింగ్ చద్దా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అమీర్ ఆ తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాలేదు. చాలా రోజుల తర్వాత ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. తారే జమీన్ పర్‌కి సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సంస్కారాలు



గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైః పంచభిర్యుక్తః నరోభవతి పూజితః' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది.

ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ అంగీకరించిన వరుసక్రమాన్ని అనుసరించే వాటిని వివరించడం జరుగుతుంది.

# వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!



రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటీవల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళ్ళు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అంత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది.

వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అంత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

# పుష్కరతుంగ... భద్రగంగ



వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి. పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్మగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి). ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుండ్రేవుల). తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం అవుతున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది.

జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో

# చేపలో ఎన్ని పోషాకాలున్నాయో.. తెలుసా...?

హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.–చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. –చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. –చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఓ అధ్యయ వివరాలను ప్రచురించారు.



# ప్రకృతిని పరిరక్షించుకోకపోతే విపత్తులు తప్పవు

**- తిండిగింజలు - 2.3 కోట్ల టన్నులు - కూరగాయలు - 2.1 కోట్ల టన్నులు - ఏటా మనం వృథా చేస్తున్న ఉత్పత్తులు (ఆహార శుద్ధీకరణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం...)**

**- పండ్లు- 1.2 కోట్ల టన్నులు - ఈ వృథా మొత్తం విలువ - 440 కోట్ల డాలర్లు (రూ. 32,329 కోట్లు) - ఈ ఆహార వృథా ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను కూడా పరిగణనలోకి తీసుకుంటే విలువ: 1,060 కోట్ల డాలర్లు(రూ. 77,885 కోట్లు)**

**68 శాతం..** 1970 - 2016 మధ్యకాలంలో తగ్గిపోయిన క్షీరదాలు, పక్షులు, ఉభయ చరాలు, సరిసృపాలు, చేపల సంతతి

**49 శాతం..** భారత్‌లో కేవలం రెండేళ్లలోనే కాలుష్యం బారిన పడ్డ నదీ ప్రవాహాలు. ఢిల్లీలో యమున, దామన్ లోని దామన్ గంగ, ముంబైలోని మీఠీ, హరియాణాలో గగ్గర్, గంగా నదిలోని పలు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి.

**భారత్‌లో క్షీణత...** క్షీరదాల సంతతిలో తగ్గుదల 12 శాతం. కప్పల వంటి ఉభయ చరాల్లో 19 శాతం క్షీణత. పక్షుల్లో 3 శాతం తగ్గుదల.

**85 శాతం..** మనిషి కోల్పోయిన చిత్తడినేలల విస్తీర్ణం

**1,000** గంగ నదీ పరీవాహక ప్రాంతంలో ఉపనదులు, ఇతర జల వనరుల ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆనకట్టల సంఖ్య

**3** తాబేళ్ల వినాశనం విషయంలో భారత్ ర్యాంకు. చైనా, వియత్నాంలో మనకంటే ఎక్కువ విధ్వంసం జరుగుతోంది!

**21.000** లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ)లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా గమనిస్తున్న జంతుజాలాల సంఖ్య

**0.03 శాతం..** దేశ భౌగోళిక విస్తీర్ణంలో చిత్తడి నేలలు.

**2,500** మన జీవనదుల్లో మిగిలిన గాంజెటిక్ డాల్ఫిన్ల సంఖ్య!

**82 కోట్లు** దేశంలోని 12 నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి సమస్య ఎదుర్కొంటున్న జనాభా.


**గొరిల్లాలు.. బూడిద రంగు చిలకలు** ప్రమాదం అంచుల్లోన ఉన్న జంతుజాలంలో ఇవి రెండు మాత్రమే. ఇంకా అనేకం ఉన్నాయి.

హరివిల్లులో ఏడు రంగుల స్థానంలో ఒక రంగు మాత్రమే ఉంటే? భూమ్మీద తెల్లటి పూలు మాత్రమే పూస్తే? పండ్లు అన్నింటి రుచి ఒకేలా ఉంటే? అబ్బే... ఏం బాగుంటుంది అంటున్నారా? నిజమే. అన్నీ ఒకేలా ఉంటే బోర్ కొట్టేస్తుంది! వైవిధ్యం అనేది మనసుకు ఆనందం కలిగిస్తుంది! ప్రయోజనాలూ బోలెడు! కానీ.. ఈ విషయం మనిషికి పూర్తిగా అర్థమైనట్లు లేదు. ఎందుకంటే.. మన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుందని తెలిసినా... వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితరాల పేరుతో.... అడవులు, నదులు, సరస్సులు, నేలలను నాశనం చేస్తూనే ఉన్నాడు! వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సిద్ధం చేసిన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ –2020 చెబుతున్నది ఇదే! కోవిడ్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. కోట్ల కేసులు.. లక్షల్లో మరణాలు... ఆర్థిక వ్యవస్థ ఛిద్రం.. ఉద్యోగాల కోత. ఇలా ఎన్నెన్నో సమస్యలకు ఒక వైరస్ కారణమైందంటే ఆశ్చర్యం అనిపించక మానదు. కానీ.. కోట్ల సంవత్సరాలపాటు జంతువుల్లో నిక్షేపంగా బతికిన ఈ వైరస్‌లు ఈ మధ్య కాలంలో మనిషికి ఎందుకు సంక్రమిస్తున్నాయో.. కారణమేమిటో మీరెప్పుడైనా ఆలోచించారా? హెచ్1ఎన్1 కానివ్వండి, చికెన్ గున్యా కానివ్వండి. స్వైన్‌ఫ్లూ కానివ్వండి అన్నీ జంతువుల నుంచి మనిషికి సోకిన వ్యాధులే. ఇప్పుడు కోవిడ్%--%19 కూడా. మనిషి ఎప్పుడైతే అటవీ సంపదను తన స్వార్థం కోసం విచ్చలవిడిగా వాడటం మొదలుపెట్టాడో అప్పటి నుంచే ఈ సమస్య కూడా పెరగడం మొదలైందని అంటారు నిపుణులు.ప్రకృతిని, జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ఇప్పటికైనా నేర్చుకోకపోతే కోవిడ్%--%19 తరహా విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ %--%2020లో స్పష్టం చేసింది. రెండేళ్లకు ఒకసారి విడుదల చేసే లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను ఈసారి దాదాపు 125 మంది నిపుణులు కలిసి సిద్ధం చేశారు. 1970 నుంచి 2016 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 21 వేల క్షీరదాలు, పక్షులు, జలచరాలు, సరిసృపాలు సంతతిని పరిశీలిస్తూ సిద్ధం చేసిన ఈ నివేదిక దాదాపు 164 పేజీల నిడివి ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ పరిశీలించిన వాటిల్లో మూడింట రెండు వంతుల జంతుజాలం క్షీణావస్థలో ఉంది. మొక్కల విషయానికొస్తే... ప్రతి ఐదింటిలో ఒకటి అంతరించిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. గత ఏడాది ఉష్ణమండల ప్రాంతాల్లోని అడవులనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆరుసెకన్లకు రెండు ఎకరాల చొప్పున నష్టపోయామని నివేదిక తెలిపింది. అడవులు నరికివేసి వ్యవసాయం చేయడం మొదలుకొని నదీజలాల కాలుష్యంతో జలచరాలకు ముప్పు తేవడం వరకూ అన్నింటి ఫలితంగా భూమి ఇప్పుడు అత్యవసర సాయం కోరుతూ ఆక్రందనలు చేస్తోందని వివరించింది. ఈ పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేకపోతే ఇంకో పదేళ్లలో సరిచేసుకునేందుకు వీలు కానంత పెద్ద ప్రమాదంలో పడతామని హెచ్చరించింది. అయితే ఇప్పటికైనా పరిస్థితి మించిపోలేదని, దేశాలన్నీ కలిసికట్టుగా పచ్చ'ధనం' పండిస్తే.. వినియోగం విషయంలో మనల్ని మనం మార్చు కోగలిగితే భూమి మరికొన్ని కాలాలపాటు పచ్చగా ఉండేందుకు అవకాశం లేకపోలేదని చెబుతోంది ఈ నివేదిక.

**ఇవీ కారణాలు** భూ వినియోగంలో మార్పులు. అటవీ విస్తీర్ణం వేగంగా తగ్గిపోతూ ఉండటం, జంతుజాలాల ఆవాస యోగ్య ప్రాంతాలు కుంచించుకుపోవడం జీవవైవిధ్యం తగ్గుదలకు ఒక కారణం. ప్రకృతి వనరుల విచ్చలవిడి వాడకం రెండో కారణం. ఇన్వేసివ్ స్పీషీస్ (ఇతర జీవావరణాల నుంచి వచ్చిన జంతువులు, పక్షులు, మొక్కలు) మూడో కారణం. నాలుగవ, ఐదవ కారణాలుగా కాలుష్యం, వాతావరణ మార్పులను పేర్కొనవచ్చు. భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జీవ వైవిధ్యతలో తగ్గుదలకు ప్రధానంగా వాటి ఆవాస ప్రాంత నష్టం కారణం కాగా.. ఇన్వేసివ్ స్పీషీస్, వ్యాధులు, అతి వాడకం ఇతర కారణాలుగా కనిపిస్తున్నాయి. భారత్‌లో నగరీకరణ, వ్యవసాయ కార్యకలాపాలు, కాలుష్యం వంటి కారణాల వల్ల చిత్తడి నేలలు దాదాపు లేకుండా పోయాయని లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అటవీ ప్రాంతాలు తగ్గడంతో జంతు సమూహాల్లోని సంఖ్య కూడా తగ్గిపోతోందని, ఇది కాస్తా సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతోపాటు వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతోందని ఈ నివేదిక తెలిపింది. గత ఏడాది భారత్‌లో అటవీ భూములను ఇతర అవసరాల కోసం మళ్లించాలన్న అభ్యర్థనలు దాదాపు 240 వరకూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా.. సుమారు 99 శాతం ప్రతిపాదనలకు అనుమతి లభించిందని ఈ నివేదిక తెలిపింది.

**సమీకృత విధానంతోనే పరిష్కారం...** వేగంగా తగ్గిపోతున్న జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నా, తద్వారా మానవ మనుగడను మరింత సుస్థిరం చేసుకోవాలన్నా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సిందే. ఆహార ఉత్పత్తిని, వాణిజ్యాన్ని మరింత ప్రకృతి అనుకూలమైన పద్ధతుల్లో చేపట్టడం ఇందులో ఒకటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆహారంలో కనీసం మూడో వంతు వృథాగా చెత్తబుట్టల్లోకి చేరుతుండటం జీవవైవిధ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈ వృథా కారణంగా గాల్లోకి చేరుతున్న విషవాయువులు వైమానిక రంగ ఉద్గారాల కంటే ఎక్కువగా ఆరు శాతం వరకూ ఉండటం గమనార్హం. ఆహార రంగం ద్వారా వెలువడుతున్న విషవాయువుల్లో 24 శాతం సరఫరా నష్టాలు, వినియోగదారులు వృథా చేయడమేనని నివేదిక తెలిపింది.ఈ నష్టాలన్నింటినీ తగ్గించుకోగలిగితే జీవవైవిధ్యం పెంపునకు తోడ్పడినట్లే. భారత్ విషయానికి వస్తే.. ఉత్పత్తి అవుతున్న ఆహారంలో వృథా అవుతున్నది దాదాపు 40 శాతం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటివి ఈ నష్టాన్ని 10 నుంచి 15 శాతంగా మాత్రమే చెబుతున్నా అంతర్జాతీయ సంస్థలు 40 శాతంగా లెక్కవేస్తున్నాయి. జంతుజాలాన్ని, ప్రకృతిని పరిరక్షించడం జీవవైవిధ్యం కోసం కీలకమైనప్పటికీ కేవలం ఈ చర్యల ద్వారా మాత్రమే పరిస్థితిని పారిశ్రామిక విప్లవం మునుపటి స్థాయికి తీసుకువెళ్లలేమని వీటికి ఇతర అంశాలూ కూడా జోడిస్తేనే మేలు జరుగుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.






# ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న రజాకార్

హైదరాబాద్ : భారత దేశ చరిత్ర ఎంతో శక్తిమంతమైన కథలతో నిండి ఉన్నది. కానీ వాటిలో చాలా కథలు బయటకు రాలేదు. అలాంటి కథల్లో హైదరాబాద్ విమోచన ఉద్యమం కూడా ఒకటి. ఎన్నో ఏండ్లుగా మరుగునపడిన ఈ కథను రజాకార్ చిత్రంతో మన ముందుకు తీసుకొచ్చారు. భారత దేశ సమగ్ర చరిత్రను అర్థం చేసుకోవడంలో ఈ చిత్రం ఎంతగానో దోహదపడుతుంది. ఈ సినిమాను సమరవీర్ క్రియేషన్స్ ఎల్ఎల్పీ బ్యానర్పై గూడురు నారాయణ రెడ్డి నిర్మించారు. యాట సత్యనారాయణ దర్శకత్వం వహించారు. 1940ల్లో హైదరాబాద్ ప్రాంతంలో ఉన్న విభిన్న రాజకీయ, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో రజాకార్ చిత్రం రూపొందింది. ఆ కాలంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, అణిచివేత శక్తులకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం, త్యాగం, ధైర్యసాహసాలను ఈ చిత్రంలో ఎంతో గొప్పగా చూపించారు. అన్యాయానికి ఎదురు నిలబడి దేశభక్తి, ధైర్యానికి పరాకాష్ఠగా నిలిచిన వీరుల జీవితాలను కళ్లకు కట్టినట్లుగా మన ముందుంచారు.మస్తాన్పల్లి, గోర్తా, ఔషాపూర్, అప్పంపల్లి, కంటాత్మకూర్, గుల్బర్గాతో పాటు హైదరాబాద్ అంతటా రజాకార్లు చేసిన విధ్వంసాన్ని, ప్రజలు ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులను హృదయానికి హత్తుకునేలా ఇందులో చిత్రీకరించారు. నిజాం అణిచివేత పాలన నుంచి ప్రజలను విముక్తి చేస్తూ పోలీసు చర్యతో భారత సైనికులు రజాకార్లపై ఎలా విజయం సాధించారో కూడా ఇందులో చూపించారు.ఈ హిస్టారికల్ డ్రామా కేవలం వినోదాన్ని పంచడం మాత్రమే కాదు.. భారత దేశ చరిత్రలో ముఖ్యమైన ఘట్టాన్ని ప్రేక్షకుల ముందు ఆవిష్కరించింది. ప్రతిఘటన స్ఫూర్తికి నివాళిగా నిలిచింది. నటీనటులు అద్భుత ప్రదర్శన, సినిమా నైపుణ్యం, మంచి కథతో వచ్చిన రజాకార్ చిత్రం గతాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు, భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దిన వీరుల త్యాగాలకు అంకితమిచ్చిన గౌరవ సూచికగా నిలిచింది. కథనంతో పాటు విజువల్ ప్రజెంటేషన్ పరంగా కూడా రజాకార్ సినిమా అంతే గొప్పగా ఉంటుంది. ఈ సినిమా కోసం ఉపయోగించిన సెట్లు, కాస్ట్యూమ్స్ అన్నీ కూడా మనల్ని హైదరాబాద్ విమోచన ఉద్యమ సమయానికి తీసుకెళ్తాయి. ప్రతి ఫ్రేమ్ కూడా ప్రేక్షకులను ఆనాటి కాలానికి తీసుకెళ్తాయి. యాక్షన్ సీక్వెన్స్లు, హృదయాన్ని తాకే భావోద్వేగ ఘట్టాలు అన్నీ కూడా చరిత్ర ప్రేమికులతో పాటు సాధారణ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. భారత స్వాతంత్ర్య పోరాటంలో మనకు తెలియని అధ్యాయాలను కళ్లకు కడుతున్నది. అలాగే మనం మరిచిపోతున్న వీరులను గౌరవించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. భారత దేశ చరిత్ర, దాని నిర్మాణంలో భాగమైన వ్యక్తులపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిన చిత్రం రజాకార్. ఇప్పుడు ఈ సినిమా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్నది. ఈ వీరోచిత గాథను మీరూ చూసేయండి.

# కూతురి క్షేమం కోసం..



కన్నడ హీరో ప్రజ్వల్దేవ్రాజ్ నటిస్తున్న తాజా చిత్రం 'రాక్షస'. టైమ్ లూప్ కాన్సెప్ట్ హారర్ మూవీగా తెరకెక్కించారు. లోహిత్ హెచ్ దర్శకుడు. ఫిబ్రవరి 26న కన్నడంతో పాటు తెలుగులో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎంవీఆర్ కృష్ణ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. శనివారం ట్రైలర్ను విడుదల చేశారు.ఇందులో హీరో ప్రజ్వల్ దేవ్రాజ్.. కూతురిని అమితంగా ప్రేమించే తండ్రిగా కనిపించారు. తండ్రీకూతురు అనుబంధం నేపథ్యంలో డిఫరెంట్ కాన్సెప్ట్తో ఈ సినిమాను తెరకెక్కించామని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినందిస్తుందని మేకర్స్ తెలిపారు. తెలుగు ప్రేక్షకులు మెచ్చే వినూత్న కథాంశంతో ఈ సినిమా రాబోతున్నదని దర్శకుడు తెలిపారు. అరుణ్రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్కృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నోబిల్పాల్, దర్శకుడు: లోహిత్ హెచ్.

# ఎక్కువ రోజులు ఉండదన్నారు



దక్షిణాదిన వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ భామ శ్రద్ధా శ్రీనాథ్. 'జెర్సీ' సినిమాతో టాలీవుడ్లో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ తాజాగా 'డాకు మహారాజ్'తో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడతోపాటు హిందీ సినిమాల్లోనూ రాణిస్తున్నది ఈ బ్యూటీ. కమర్షియల్ హీరోయిన్గా కన్నా.. మంచి నటిగా గుర్తింపు తెచ్చుకోవడమే తన లక్ష్యమంటున్న శ్రద్ధా శ్రీనాథ్ పంచుకున్న కబుర్లు. మాది ఆర్మీ ఫ్యామిలీ. నాన్నకు తరచూ బదిలీలు అయ్యేవి. దాంతో రెండేండ్లకో రాష్ట్రం మారుతూ.. భిన్న సంస్కృతుల నేపథ్యంలో పెరిగాను. వెళ్లిన ప్రతిచోటా ఓ కొత్తదనం పలకరించేది. సినిమాల్లోనూ నేను అదే పంథాను అనుసరిస్తున్నాను. పాత్రల ఎంపికలో కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నాను. డిఫరెంట్ రోల్స్ చేసినప్పుడే కదా.. నటిగా మనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు వస్తుంది! అంతేకాదు, ఏడాదికి ఐదారు సినిమాలు చేస్తూ పరుగులు తీసే రకం కాదు నేను. ఒకటి రెండు సినిమాలే చేసినా.. మంచి కథల్లో భాగం అవ్వాలని కోరుకుంటున్నా. దక్షిణాది భాషా చిత్రాలతోపాటు హిందీలోనూ మంచి కథలు వస్తే నటిస్తున్నా. మాతృభాష కన్నడ తర్వాత నాకు తెలుగు సౌకర్యంగా అనిపిస్తుంది.

తెలుగులో నా మొదటి సినిమా 'జెర్సీ'మంచి విజయాన్ని అందుకుంది. తర్వాత మంచి అవకాశాలు వచ్చాయి. 'డాకు మహారాజ్'తో టాలీవుడ్లో నా జర్నీ స్పీడందుకుంటుందని భావిస్తున్నా.ఏదైనా కథ నా దగ్గరికి వచ్చినప్పుడు స్క్రిప్ట్ ఎంత స్ట్రాంగ్గా ఉందో ఆలోచిస్తాను. అలాగే నా పాత్రకు తగిన ప్రాధాన్యం ఉన్నదో, లేదో చూస్తాను. ఒక ప్రేక్షకురాలిగా ఎలాంటి సినిమా నేను ఇష్టపడతానో.. అలాంటి కథలు ఎంచుకుంటాను. పీరియాడిక్ కథలంటే నాకు చాలా ఇష్టం. 'పొన్నియిన్ సెల్వన్' తరహా సినిమాల్లో భాగం కావాలనే కోరిక ఉంది. నిజ జీవితానికి దగ్గరగా ఉన్న కథలు మరీ ఇష్టం. హీరో బాలకృష్ణతో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చింది. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నా. అంత సీనియర్ నటుడైనా.. దర్శకుడు చెప్పేది శ్రద్ధగా వింటారు. ఆయన ఉత్సాహం నన్నెంతో ఆశ్చర్యపరిచింది. సెట్లో ఆయనుంటే సందడే సందడి.

ఎంతో సరదాగా ఉంటారు.ఒకసారి ఆస్ట్రోనాట్ కావాలనుకునేదాన్ని, మరోసారి న్యూస్రీడర్ అయితే బాగుంటుందని అనుకునేదాన్ని. కానీ, ఒక ఏజ్ వచ్చాక లాయర్ కావాలనుకున్నా. 'లా'లో జాయిన్ అయ్యాను. తర్వాత నటనను కెరీర్గా మలుచుకున్నా. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో 'ఈ అమ్మాయి ఏడాది కన్నా ఎక్కువ కాలం ఇండస్ట్రీలో ఉండదు' అన్న మాటలు వినిపించాయి. అయితే, వాటికి నేను స్పందించలేదు. ఇండస్ట్రీలో నిలదొక్కుకొని వారికి సమాధానం ఇవ్వాలనుకున్నా!

# ఇమేజ్ను మార్చే సినిమా!



ప్రస్తుతం హరిహరవీరమల్లు, రాజా సాబ్ వంటి భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది బెంగళూరు సుందరి నిధి అగర్వాల్. గతకొంతకాలంగా నాయికగా రేసులో వెనకబడ్డానని, ఈ రెండు సినిమాలు తన కెరీర్ను పూర్తిగా మార్చేస్తాయని నమ్మకం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. 'రాజాసాబ్' చిత్రంలో తన పాత్ర ఎవరూ ఊహించని విధంగా ఉంటుందని పేర్కొంది.
ఆమె మాట్లాడుతూ 'కెరీర్ ఆరంభం నుంచి గ్లామర్ పాత్రలే ఎక్కువగా చేయడంతో..అదే తరహా క్యారెక్టర్స్ను ప్రేక్షకులు ఆశిస్తారు. అయితే 'రాజాసాబ్' చిత్రంతో ప్రేక్షకులు ఆ అభిప్రాయాన్ని మార్చుకుంటారు. ఈ సినిమాలో నా పాత్ర గ్లామర్ పాత్రలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నా ఇమేజ్ను మార్చే చిత్రమిది. అయితే పాత్ర గురించి ఎలాంటి వివరాలను ఇప్పుడే వెల్లడించడం ఇష్టం లేదు' అని చెప్పింది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజా సాబ్' చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.


# మరో తార మెరిసింది

**తొలి చిత్రంతోనే సత్తాచాటిన రవీనా టాండన్ వారసురాలు**



బాలీవుడ్లో మరో తార మెరిసింది. రవీనా టాండన్ సినీ వారసురాలు రాషా తడానీ.. తన తొలి చిత్రంతోనే సత్తాచాటింది. స్టన్నింగ్ లుక్స్.. అద్భుతమైన హావభావాలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అజయ్ దేవ్గణ్ మేనల్లుడు అమన్ దేవ్గణ్ సరసన 'ఆజాద్' సినిమాతో రాషా తడానీ ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. తొలి ప్రదర్శనతోనే అందరి మనసులనూ కొల్లగొట్టింది. ఆమె డ్యాన్స్, హావభావాలు చూసిన సినీ విమర్శకులు.. తోటి స్టార్కిడ్స్కు గట్టి పోటీ ఇస్తుందని అంటున్నారు. బాలీవుడ్లో ఎంట్రీ ఇస్తున్న స్టార్కిడ్స్.. రాషాను చూసి నేర్చుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఆమె దగ్గర నటనలో, భావవ్యక్తీకరణలో ప్రత్యేక తరగతులు తీసుకోవాలని చెబుతున్నారు. నిజానికి రాషా తెరపై కనిపించకముందే.. తన గాత్రంతో బీటౌన్ హృదయాలను గెలుచుకుంది. ఎందుకంటే.. ఈ స్టార్కిడ్ మంచి గాయని కూడా! ఇక బాలీవుడ్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రవీనా టాండన్.. తెలుగు ప్రేక్షకులకూ పరిచయమే! గతంలో 'బంగారు బుల్లోడు' వంటి పలు సూపర్హిట్ సినిమాల్లో నటించిందీ అందాల తార. కేజీఎఫ్-2లోనూ రమికా సేన్ పాత్రలో దక్షిణాది ఆడియెన్స్ను అలరించింది.

# వీఆర్ మల్టీ స్పెషాల్టీలో డిఎంహెచ్ఓ తనిఖీలు




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో ఎదో ఒక చోట ప్రైవేటు ఆసుపత్రిలల్లో అమాయక నిరుపేదలు వైద్యుల నిర్లక్ష్యంతో మృత్యువాత పడుతున్నారు.రోగి బందువుల ఫిర్యాదుతో కొన్ని దారుణాలు వెలుగు చూస్తున్నాయి.ఈ నేపథ్యంలో మొన్న కంటోన్మెంట్ బోయిన్ పల్లిలో "వీర్ హాస్పిటల్లో చోటు చేసుకున్న సంఘటన అందరికీ తెలిసిందే.మధుసుదన్ మృత్యువాతతో బయపడుతున్న ఒక్కొక్క లొసుగులు నిబంధనలను తుంగలో తొక్కి ఆసుపత్రి నిర్వహణ,అగ్రిప్రమాద నివారణ చర్యలు శూన్యం.పేరుకేమో పెద్ద ఆసుపత్రి కానీ అంబులెన్స్ కూడా ఇక్కడ నిలుపలేని దర్బరపరిస్థితి.ఇక ఆసుపత్రి నిర్వహిస్తున్న భవనాలు రెండు కాగా ఈ రెండింటినీ కలిపి బోర్డు అధికారుల కళ్ళు గప్పి పేదలతో వ్యాపారం చేస్తున్నారు.అసలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు యాక్ట్ ప్రకారం రెండు భవనాలను ఒకటిగా చెయడం చట్టరీత్యా నేరం.బోర్డు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కంటోన్మెంట్నియోజికవర్గంలోమున్సిపర్ అధికారులు (అటానమస్ బాడీ) ఈ ఆసుపత్రి అంటేనే అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు,కారణం అధికారులతో ఆసుపత్రి నిర్వహకులు కుదిర్చుకున్నారని ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఓ నేత పేరు చెప్పుకుని వీఆర్ ఆసుపత్రి నిర్వహాకులు ఆడిందే ఆటా,పాడిందే పాట అన్నట్లు సాగిస్తున్నారు.ఇక ఆసుపత్రి చుట్టుపక్కల ఉన్న బస్తీలు, ప్రాంతాల నుండి వచ్చే పేద ప్రజలకు ప్రాథనిక చికిత్స అందించి అధిక మొత్తంలో డబ్బులు లాగినట్లు స్థానికులు ఆరోపణలు చేయడంతో ఆసుపత్రి చూట్టు ఉచ్చుబిగిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి పక్కనే ఉన్న జాతీయ రహదారి పై ప్రమాదాలు చోటు చేసుకుంటే క్షతగాత్రులను వీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించడంతో పాటు వారికి ముందస్తుగానే మెడకల్ లీగల్ సర్టిఫికేట్స్ అందిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం.ఇక రాష్ట్ర ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ పండ్ విషయంలో కూడా అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.అందులో భాగంగా అర్జీపెట్టుకున్న వారికి ఫండ్ రావడం లేదని రోగులను మానసికంగా వేధిస్తున్నారని తెలుస్తుంది.ఇక ఆరోగ్యశ్రీ సేవలు, భీమా సేవలను వినియోగించుకున్న వారి నుండి నగదు కూడా తీసుకుంటూన్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

**డిఎంహెచ్ఓ తనిఖీలు:**

వీర్ ఆసుపత్రిలో మేడ్చల్ జిల్లా డీఎంహెచ్ఓ ,బాల్ నగర్ మండల్ మెడికల్ అధికారి వినోద్ తనిఖీలు చేసి (హార్ట్ డిస్కులు, రోగి కే షీట్ తో పాటు కీలక సమాచారం స్వాధీనం చేసుకున్నారు.

ఆసుపత్రిలో చోటుచేసుకున్న సంఘటనతో వీఆర్ ఆసుపత్రిలో జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే ఆసుపత్రి పై కేసు నమోదు అయిన సమాచారం తెలుసుకున్న అధికారులు నేరుగా ఆసుపత్రిలోకి చేరుకుని పలు కీలక సమాచారాన్ని స్వాధీనం చేసుకున్నారు.కంప్యూటర్ హార్డ్ డిస్క్, రోగులకు అందించిన వైద్య చికిత్సలకు సంబంధించిన పూర్తి వివరాలను కూడా సీజ్ చేశారు.ఈ వివరాలను సేకరించిన వైద్య అధికారులు విచారణ చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. విచారణ అనంతరం నివేధిక రాగానే ఆసుపత్రి పై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్దం చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇలా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వారి పై వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇక ఈ ఆసుపత్రి వ్యవహారం పై వైద్య ఆరోగ్య శాక మంత్రి దామోదర రాజనర్సింహా కు కూడా పిర్యాధు చేసేందుకు సిద్దమయ్యారు స్థానికులు.రాబోయే రోజుల్లో ఆసుపత్రి వ్యవహారం ఎటువైపు దారితీస్తుందో కాలమే చెప్పాలి.

# ట్రాక్టర్లతో రైతుల ర్యాలీ.. కనీస మద్దతు ధర కోసం డిమాండ్



చండీగఢ్: రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాబ్, హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణ మాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

# అట్టారీ-వాఘా సరిహద్దుల్లో ఘనంగా బీటింగ్ రీట్రీట్..



భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించుకుని పంజాబ్ రాష్ట్రం అమృత్సర్లోని అట్టారీ-వాఘా సరిహద్దు ల్లో భారత సైనికులు ఘనంగా బీటింగ్ రీట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 26న బీఎస్ఎఫ్ జవాన్లు బీటింగ్ రీట్రీట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు.అట్టారీ-వాఘా సరిహద్దు భారత్-పాకిస్థాన్ దేశాలకు బార్డర్. ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26న భారత సైనికులు సరిహద్దును ఓపెన్ చేస్తారు. భారత్-పాకిస్థాన్ సైనికులు ఒకరినొకరు విష్ చేసుకుంటారు. అనంతరం బీఎస్ఎఫ్ జవాన్లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు. ఏటా ఈ బీటింగ్ రీట్రీట్ను వీక్షించేందుకు పంజాబ్ నుంచి జనం భారీగా తరలివస్తారు. అట్టారీ-వాఘా సరిహద్దుల్లో బీటింగ్ రీట్రీట్ దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

# దోన్పాల్ లో సంక్షేమ పథకాల అమలు ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్ ( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్, జనవరి 26 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకు ముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేసిన విధానం గురించి అధికారులు తెలియజేశారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ అభిమతం అని, నిరంతర ప్రక్రియగా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 31 రెవెన్యూ మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరూ మినహాయించబడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు.





అదేవిధంగా లబ్ధిదారుల జాబితాలో అనర్హులకు చోటు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపి అర్హులను గుర్తించిన మీదట ప్రజా పాలన గ్రామ సభలలో పేర్లు చదివి వినిపించి, గ్రామ సభ ఆమోదంతో లబ్ధిదారుల తుది జాబితా రూపొందించామని వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద మంజూరీలు పొందిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రేపటి నుండి రూ.6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం నాలుగు విడతలలో ఆన్ లైన్ విధానం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇతరులకు స్ఫూర్తిగా నిలువాలని కలెక్టర్ హితవు పలికారు.ఆహార భద్రత (రేషన్) కార్డులను అర్హులైన వారికి కొత్తవి మంజూరు చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం సైతం జరుగుతుందన్నారు.కాగా, ఆయా పథకాల కింద మంజూరీ పత్రాలు పొందిన లబ్ధిదారులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసి సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్ ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ తిరుమల, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీధర్, ఏపీఓ ప్రమీల, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి గారిచే జారీ చేయనైనది.

# బాలికను మేడ పైనుంచి తోసిన కోతి.. కిందపడి మృతి



పాట్నా: మేడపై చదువుతున్న బాలికపై కోతులు దాడి చేశాయి. భయంతో ఆమె మేడ అంచు వద్దకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఒక కోతి ఆ బాలికను తోసేసింది. కింద పడిన ఆమె తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రికి తరలించగా ఆ విద్యార్థిని అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. బీహార్లోని సివాన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పదో తరగతి చదువుతున్న ప్రియా ఒంటరిగా ఇంటి మేడపై చదువుకొంటున్నది. అయితే కోతుల గుంపు ఆ మేడపైకి వచ్చాయి. అక్కడ చదువుతున్న ప్రియా వద్దకు అవి చేరాయి. కాగా, భయాందోళన చెందిన ప్రియా ఆ కోతుల బారి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించింది. అయితే అవి ఆమెపైకి దూకి దాడి చేశాయి. ఒక కోతి ఆ బాలికను తోసింది. దీంతో ఆమె కిందపడి తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆ బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రియా మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అయితే కోతి తోసేయడంతో మరణించిన ప్రియా మృతదేహానికి పోస్ట్మార్టం నిర్వహించేందుకు ఆమె కుటుంబం నిరాకరించినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# ధర్పల్లి మండల కేంద్రంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు 76 గణతంత్ర శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా కార్యక్రమాలను కట్టుదిట్టంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. అప్పుడు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తి దగ్గరికి వెళ్లి తమ సిబ్బంది అర్హుల పేర్లు నమోదు చేశారు. అందులొ భాగంగా అదివారం ధర్పల్లి మండలంలో ని సీతయ్ పేట గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంటకు లబ్ధిదారులైన గ్రామస్తులకు అందజేయనున్నారు. ఇది ఎవరి ప్రోత్బలంతోనో ఎవరో తనవారికి పెట్టు కోవాలని చేసిన ప్రోగ్రాం కాదని ఇదంతా ప్రజాపాలన దరఖాస్తు చేసుకొన్న అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నారని దానికి మండల సీతాయపేట గ్రామ ప్రజలు అందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్ని రోజులు జరిగిన ప్రజా పాలనలో గ్రామసభలు





ఏర్పాటుచేసి లబ్ధిదారులను దరఖాస్తుదారులను పేర్లు చదివి వినిపించారు. ఇంతటితో ఈ పథకాలన్నీ ఇంకా రావని అనుకోవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు కావున ఇప్పుడు ఎవరైనా నిజమైన లబ్ధిదారుల పేర్లు రాకపోతే ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న సెక్రటరీలకు లేదా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రత్యేక కౌంటర్ ల లో అప్లై చేసుకోవచ్చు గ్రామస్తులు సమయం పాటించి లబ్ధి పొందాలని ఆయన కోరారు. ధర్పల్లి ఎమ్మార్వో మాలతి కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ధర్పల్లి మండల్ సితాయ్ పేట గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల అభివృద్ధి కొరకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు ఇందిరమ్మ రైతు భరోసా పథకాలను సంబంధించిన అర్హులకు పత్రాలను అందిస్తారు. అని తెలిపారు

# నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు మృతి



అమరావతి : స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి చెందిన ఘటన ఏపీలో చోటు చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం వంశధార నదిలో స్నేహితులు స్నానానికి వెళ్లారు. వీరిలో కృష్ణచైతన్య(22) , దేవిప్రసాద్ (23) అనే ఇద్దరు యువకులు ఈత రాక నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపుతో మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను జీజీహెచ్కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఘనంగా జండా ఆవిష్కరణ



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అధితులుగా ప్రముఖ బిల్డర్ ఏడుకొండలు, చిలకలగూడ సిఐ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్యా మ్, సంతోష్, మనోజ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు

**- బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**



**సికింద్రాబాద్( ప్రశ్న న్యూస్)** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బోర్డు పరిధిలోని ఓకటవ, మూడవ, ఆరవ వార్డుల పరిధిలోని వాడవాడల్లో జాతీయపతాకం ఆవిష్కరించారు. చిన్నారులకు స్వీట్స్. ఫ్రూఫ్ట్, చాకు లెట్స్ పంచారు. ఓకటవ వార్డ్ పరిధిలోని న్యూ సిటీ కాలనీ, చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్ నేతాజీ నగర్, కట్టెల మండీ, బాపూజీనగర్ తదితర బస్తీలతో పాటు మూడవ వార్డు ఈద్గా,అంబేద్కర్ నగర్, అన్నానగర్, సిఖ్ విలేజి చౌరస్తా ఆటో స్టాండ్. మదఃఫోర్ట్ బస్తి, డైమండ్ పాయింట్ ఆరవ వార్డు పరిధిలోని సీతారాం పురం, భవాని నగర్ బస్తీల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డాల్ రాజు,రాములు, జగదీష్, సురేందర్, మున్నాభాయ్. సయ్యద్ మీర్జా, దుర్గయ్య,షకీబ్, శ్రీకాంత్, మల్లేష్, గబ్బర్, ముకేశ్, అశోక్, వరప్రసాద్, పవన్,శశి, ప్రతాప్,లాయర్ కృష్ణ, నల్లా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన

# ఎమ్మెల్యే మల్లారెడ్డి



బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్) 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్పల్లి లోని తన నివాసం వద్ద మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన గొప్ప రోజుగా ప్రత్యేక గణతంత్ర వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేద ప్రజలకు కావలసిన మౌలిక కనీస సదుపాయాలను కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు టింకు గౌడ్ అజయ్ యాదవ్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఓల్డ్ బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్) 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జాతీయ పతాకం సగర్వంగా రెపరెపలాడింది. 119 డివిజన్ లో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ కార్పొరేటర్ ముద్దం నరసింహ ఆవిష్కరించారు స్వాతంత్ర్య పోరాట యోధులు గాంధీజీ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ ఫోటోలకు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నాటి స్వాతంత్ర సం గ్రామంలో జీవితాల్ని త్యాగం చేసి భరతమాత విముక్తి కల్పించారన్నారు. ప్రపంచ దేశాల్లోనే మన రాజ్యాంగం బలమైనదని ఆలాంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు భారత దేశానికి పండగ లాంటి రోజన్నారు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు,నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కిరాయి బతుకులు

# చుక్కలు చూపిస్తున్న రెంట్లు

- ఇష్టాను సారంగా రెంట్లను పెంచుతున్న వైనం
- ఓనర్ల పెత్తానంతో ఇబ్బందులు
- మితిమీరిపోతున్న ఆంక్షలు
- కులమతాల పిచ్చిలో పరుగులు
- ప్రాంతాల వారిగా విలువలు




స్వగ్రామంలో సరిగ్గా పంటలు పండకా.. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక.. కుటుంబ పోషనకై అప్పుల మీద అప్పులు చేసి.. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఇళ్లు వాకిలీ వదిలేసి.. బంధాలను కాదని కన్నతల్లి లాంటి సొంత ఊరును విడిచి పెట్టి.. పొట్టకూటికోసం ముల్లేమూటలు సర్దుకుని పల్లె విడిచి బతుకు జీవుడా అంటూ పట్టణానికి వస్తే.. ఇదే అదునుగా తీసుకున్న ఓనర్లు ఇంటి రెంట్లను ఆకాశాన్ని అంటుకునేలా పెంచుతున్నారు. ఇటూ నిత్యవసరాల సరుకులు అటూ ఇంటి రెంట్లతో కిరాయిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జీతం ఎక్కడికి వెళ్లినా పది వేల కన్న ఎక్కువ ఉండదు. ఇంటి రెంటు పది వేల కన్న తక్కువ ఉండడం లేదు. అదికూడా కేవలం.. సింగిల్ రూం. ఇదేంటని ప్రశ్నిస్తే ఉంటే ఉండండి లేకుంటే లేదు. రెట్ ఇంతే ఫీక్స్ అంటున్నారు. పొట్టకూటికోసం బతుకు జీవుడా అని పొట్టచేత పట్టుకుని పట్నం బాట పట్టిన అభ్యాగులకు ఇంటి కిరాయలు ప్రశ్నాంతకంగా మారాయి.. ఉన్న ఒక్క కూతుర్ని చదివించడం వదిలేసి.. పూటకు ఇంత అన్నం పెడితే చాలు అన్నట్టు తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. భార్యభర్తలు కలిసి పనిచేస్తేనే రోజు రెండు పూటలు తినగలరు లేదంటే పస్తులే.. జాలీ దయా లేకుండా పెరుగుతున్న ఇంటి రెంట్లకు ఏం చెయ్యాలో తెలియక కుల్లి కుల్లి ఏడుస్తున్నారు. సాఫ్ట్ వేరు.. బిజినేస్ మ్యాన్ లకు కోసం సామన్య ప్రజల బతుకులతో ఓనర్లు ఆడుకుంటున్నారు. ఒక్క రోజు జ్వరం వచ్చినా.. దగ్గోచ్చినా పనికి మాత్రం వెళ్లాల్సి వస్తుంది. లేదంటే ఆ రోజు ఉపవాస దీక్షలు చేయాల్సిందే.. పసి పిల్లల పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి. రూం రెంట్లు కట్టలేక సొంత ఊరికి వెళ్లలేక బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. కొన్ని చోట్ల ఏం చెయ్యాలో తెలియక గుడిసేలు వేసుకుని బతుకుతున్నా ఇబ్బందులు ఆగడంలేదు. పొని పరువుకు లోబడి రెంట్ ఇళ్లల్లో ఉందామంటే.. ఇంటి రెంటు.. కరెంట్ బిల్లు బోరు బిల్లులతో పాటు నల్లబిల్లు కూడా కట్టమని హెచ్చరిస్తున్నారు ఓనర్లు. దేశానికే తల్లివంటి హైదరాబాద్ లో ఇలాంటి పరిస్థితి రావడం సామాన్యులకు కత్తిమీద సాముల మారింది జీవితం.

ఓనర్ల ఆంక్షలు

నగరంలో అద్దె ఇళ్లల్లో బతికే వారికి ఇంటి రెంట్లే ఇబ్బంది అనుకుంటే.. ఓనర్ల ఆంక్షలు ఇంకా ఇబ్బంది కరంగా మారాయి. అయినా వాళ్ల వదిలీ పల్లే నుంచి పట్టణం వచ్చి బంధువులకు బంధుత్వానికి దూరంగా ఉంటున్నారు. ఏదో ఒక పండగకో పబ్బానికో లేక పిల్ల పితుకును చూడాలన్న ఆశతో ఇక్కడి నుంచి పల్లేటూరికి వెళ్లాలంటే వీలు దొరకకా... హాలీడేస్ ఇవ్వకపోవడంతో ఊరినుంచి తల్లిదండ్రులను పిలిపించుకుని పండగ పూట ప్రశాంతంగా ఉందామనుకుంటే.. ఇద్దరే అన్నారు మీ ఇంటికి బంధువులు వస్తున్నారు. ఈ సారి మీరు బోరు బిల్లు ఎక్కువ కట్టాలి. వాస్తవానికి మేము చిన్న పిల్లలుంటే ఇల్లు ఇవ్వం. మీకు పాపమని ఇస్తే.. ఊరినుంచి బంధువులను పిలిపంచుకుని నీల్లు ఎక్కువగా చల్లుతున్నారు. బోరు బిల్లు కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. మీరు ఇలా బంధువులను తెచ్చుకుంటే ఇల్లు ఖాలీ చేయండి అని నిర్మొహమాటంగా చెబుతున్నారు. స్నేహితులు బంధువులు ఇంటికి రాకుడదు. ఇంటి ముందల కాస్త స్థలం ఉందని అందంకోసమో.. అనందం కోసమో మొక్కలు పెంచుకుంటే మా టైల్స్ పాడైపోతాయి. మొక్కలుపెంచకుడదు. ఒకవేళ కాదని మొక్కలుపెంచితే ఇల్లు ఖాలీ చేయండి లేదంటే. ఖాలీ చేసే ముందు కొత్త టైల్స్ వేయించి వెళ్లండంటున్నారు. బంధువులు ఎక్కువ వచ్చానా.. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నా రెంట్ పెంచుతున్నారు. సంవత్సరానికి ఒకసారి రెంట్ పెంచుతామని చెప్పి.. సంవత్సరంలో మూడు నాలుగు సార్లు రెంట్లు పెంచుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఖాలీ చెయ్యమని బెదిరింపులు.

ప్రభుత్వం కల్పించుకోవాలి..

అనవసరంగా రెంట్లు పెంచుతున్న ఓనర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బతుకు జీవుడా అని పొట్టచేత పట్టుకుని వచ్చిన కూలీలపై కిరాయి రెంట్ల ప్రభావం పడకుండా ప్రభుత్వం కల్పించుకుని పేదవారికీ కిరాయి ఇంటి విషయంలో సహాయం చెయ్యాలని వారు భావిస్తున్నారు. కులమతాలకు అతీతంగా.. బిన్న ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు ఇక్కడ సుఖంగా బతికేలా ప్రభుత్వం చూసుకోవాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు. తమ జీవితాలపై జాలీ చూపాలని.. తమ పిల్లలను కనీసం ప్రభుత్వ పాఠశాలల్లోనైన చదివించుకునే అవకాశం కల్పించాలని వారు మోరపెట్టుకుంటున్నారు.

పల్లెటూర్లే పట్టానికి తల్లివంటింవి, ఉన్న ఉరే నాకు చిన్న పట్టణం.. కన్నతల్లే నాకు కల్ప వృక్షం అనే పదాలు పల్లెటూళ్లో పెరిగిన వారు అడపాదడపా వింటునే ఉంటారు. ఊళ్లో ఎలాగైన బతకవచ్చు. ఆపద వస్తే ఆదుకునే వారు మన చుట్టూ ఉంటారని పెద్దలు చెబుతుంటారు.

ఉన్న ఊరును మించిన ధనం లేదు. కన్నతల్లిని మించిన దైవం లేదని ఎన్నో నీతులు విన్నాం. ఎన్నో నేర్చుకున్నాం. ఏది విన్నా ఏం చేసినా కూటి కోరకే కోటి తిప్పలు అన్నట్టు.. జానేడు పొట్టకోసం ఊరు.. వాడ వదిలేసి బతకడానికి వస్తే ఈ కిరాయాల పెంపు భారమైపోయింది. మధ్యతరగతి జీవులకు.. కనీసం ఇప్పటికైన కిరాయి దారుల బతుకుల గురించి ప్రభుత్వం ఆలోచించాలని ఆశిద్దాం.



అమీనా కలందర్
సీనియర్ జర్నలిస్ట్ (కవి, రచయిత)

# వెరిటాస్ సైనిక్ స్కూల్ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వెరిటాస్ సైనిక్ స్కూల్, హైదరాబాద్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జనవరి 26న ములుగు మండలం, వంటి మామిడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడినట్లు మీకు తెలియజేయడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్ శర్మ హాజరై ముఖ్యోపన్యాసం అందించారు. ఆయన యువతలో దేశభక్తి క్రమశిక్షణను పెంపొందించడంలో ఎన్‌సీసీ పాత్రను విశదీకరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తులుగా తీర్చిదిద్దటానికి ప్రోత్సహించాలనే సందేశాన్ని ఇచ్చారు. పాఠశాల నిర్వహణ బృందం చేసిన కృషి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా రూపొందించింది.

ఈ వేడుకలో ఆకర్షణీయమైన ఎన్‌సీసీ పరేడ్ చిన్నారుల నుండి పైతరగతి విద్యార్థుల వరకు రకరకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఈ వేడుకను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి చైర్మన్, మాజీ ఆర్మీ అధికారి డాక్టర్ బి. శేషా రెడ్డి హాజరై వేడుకను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సందీప్ రెడ్డి, డీన్ వినోద్ బంగా (రిటైర్డ్ నేవీ కమాండర్), వైస్ ప్రిన్సిపాల్ మనసా చౌదరి, ఎన్‌సీసీ ఇన్ స్ట్రక్టర్ సుబేదార్ మేజర్ (ఎఫ్ఎమ్ఈ), పి.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ డిపోలో

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన డిపో మేనేజర్ కిషన్ రావు**



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ డిపో లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ కిషన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి,మహనీయుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారని, ప్రజా స్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారత దేశం అవతరించిన రోజు అని వారు గుర్తు చేసారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరించిన కండక్టర్, డ్రైవర్, మెకానిక్ సిబ్బంది లకి నగదు తో పాటు ప్రశాంసా పత్రాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ కళ్యాణి, అసిస్టెంట్ ఇంజనీర్ చందర్, శివాలాల్, ఏ ఎస్ ఐ కోటేశ్వరరావు ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్, డ్రైవర్, మెకానిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని బంధాలు తెంచుకున్నా

# తెగనంత గట్టిగా ఉంటాయి



**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్)** కొన్ని ఘటనలు భలే విచిత్రంగా ఉంటాయి. ఆశ్చర్యం కలిగిస్తాయి. ఆలోచనలో పడేస్తాయి. ఆవేశాన్ని రగిలిస్తాయి. గాడి తప్పిన మానవ సంబంధాలను గుర్తుకు తెస్తాయి. కొన్ని బంధాలు తెంచుకున్నా తెగనంత గట్టిగా ఉంటాయి. దశాబ్దాలుగా ఇనుప బంధనాలతో బంధింపబడ్డ ఆమె కాళ్లు నడకను మాత్రం ఆపలేదు. నృత్యాన్ని మాత్రం ఆపలేదు. నాట్య మయూరిలా ఆడుతుంది ఆమె. రాగం తీస్తూ పాటలు అందుకుంటుంది ఆమె. పార్టీలు ఏమైనా సరే, వారితో కలిసి ఆడిపాడుతుంది. పండగలు ఏవైనా సరే అందరితో కలిసి నడుస్తుంది. కానీ ఆమె గత జీవితంలోకి తొంగి చూస్తే మాత్రం మానవ మృగాల ఆకృత్యాలు అనేకం వెలుగు చూస్తాయి. అయితే, అప్పటికే ఆమె మానసిక స్థిమితం కోల్పోయింది. అధికారులు స్పందించి మానసిక వైద్యులకు చూపించి, అవసరమైతే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స చేయించి తనను మామూలు స్థితికి వచ్చేలా వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# మంథని పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంథని (అని ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తగరం శంకర్ లాల్, ఏక్కేటి అనంతరెడ్డి, ఆరెపల్లి కుమార్, వేల్పుల గట్టయ్య ,కయిత సమ్మయ్య, ఇర్ఫాన్, సమ్మయ్య, శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**తార్నాక(ప్రశ్న న్యూస్)** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ,తార్నాక డివిజన్ మాణికేశ్వరినగర్ లో స్ట్రీట్ నంబర్ 6, 7 టెంపుల్.కమ్యూనిటీ హాల్ లో టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ముఖ్యఅతిది గా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఏముల మల్లేష్ , రవికుమార్ శర్మ, టిడిపినాయకులు, వి.సహాదేవ, లోకేష్, బి.శివ, ప్రభాకర్, శంకర్, పవన్, మహేష్, గుణ, ధనుష్, నితీష్, గిరిబాబు, నాగరాజు, రాము, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగండ్ల హుడా రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో ఎంఎన్డబ్ల్యూఏ బృందం ఘనంగా ఆదివారం జెండా పండుగ వేడుకలను నిర్వహించింది. ఈ సందర్భంగా నల్లగండ్ల హుడా అధ్యక్షుడు పి.జలేందర్‌రెడ్డి రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లో జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తి కారణంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్డబ్ల్యూఏ జాయింట్ సెక్రెటరీ ఎల్.కె మూర్తి, కోశాధికారి సిహెచ్ .దొరబాబు, అదనపు కార్యదర్శి శ్రీధర్, భార్గవ, అర్జునరావు, సిహెచ్ కాశీనాథ్ రెడ్డి, పి.విజయేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,కాలనీ వాసులు, చిన్నారులు, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు




శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,ఆఫీస్ సిబ్బంది సమక్షంలో ఆదివారం జేడీసీ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల పోరాట స్ఫూర్తిని ఆయన స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన తీరును కొనియాడారు.

# మేడ్చల్ లో జాతీయ జెండాకు అవమానం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపాలిటీ వివేకానంద విగ్రహం పార్క్ వద్ద చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండావిష్కరణ కార్యక్రమంలో జాతీయ పతాకానికి అవమానం జరిగింది. జాతీయ జెండాను తలకిందులుగా కట్టి ఎగురవేస్తుండగా గమనించిన నాయకులు జెండాను మళ్లీ కిందకు దింపి సరిచేసి ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ పతాకానికి అవమానం జరిగిందని కనీసం అవగాహన లేకుండా నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు

# శ్రీకాళహస్తి దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరిపాల భవనం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి డిప్యూటీ ఈ.వో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) అత్యున్నతమైన భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను సక్రమంగా వినియోగించుకుంటు భాధ్యతగా దేశ ఖ్యాతిని ఇనుమడింపజసేలా నడుచుకోవాలని రాష్ట్ర క్షయ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం సంచాలకులు డాక్టర్.ఏ. రాజేషం అన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు భారత రాజ్యాంగం జాతీయ సమైక్యతా, సమగ్రతను సంరక్షిస్తు సౌభ్రాతృత్వాన్ని పెంపోందిస్తుందని వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటు దేశ ఖ్యాతిని ఇనుమడించేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే ఈ 2025 వ సంవత్సరానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు క్షయ నిర్మూలన లక్ష్యాన్ని ఈ సంవత్సరంలోనే అధిగమించి క్షయ రహిత భారత్ నిర్మించేందుకు నడుంబిగించాల్సి ఉందని స్పష్టం చేసారు. ఎపిడమాలజిస్ట్ డాక్టర్.రాజేశ్వరి మాట్లాడుతు క్షయ భాదితులకు



పౌష్టికాహారం అందించేందుకు ధాతలు ముందుకు రావాలని కోరారు.

**టి.జీ.యం.ఈ.యూ. క్యాలండర్ ఆవిష్కరణ**

తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎస్.టీ.డి.సి – డిటీసిఓ బ్రాంచ్ ఆధ్వర్యంలో ముద్రించిన టేబుల్ – వాల్ క్యాలండర్ ను రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్.ఏ



రాజేషం ఆవిష్కరించారు. బ్రాంచ్ అధ్యక్షులు రవికుమార్ సంతోజు మాట్లాడుతు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గోన్న డైరెక్టర్. ఏ.రాజేషం, ఎపిడమాలజిస్ట్ డాక్టర్.రాజేశ్వరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ఒ బ్రాంచ్ కోశాధికారి, మహబూబ్ అలీ, యాసీన్, ఖాధర్, అనురాధ, రాణీబాయ్, తో పాటు రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి గాంధీ పార్క్ లోని ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్.బాల రాజు జెండావిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని, ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను అందించాలని వారు కోరారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వై. విశాల్ యాదవ్, మోహన్ రావు, సునీల్ రెడ్డి, సంగమేష్, రవి యాదవ్, పవన్, మనోహర, సబ్బ రాజేందర్, నాగరాజు, ప్రభాకర్, వెంకట రమణ, సత్య, జ్యోతి కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో పనిచేస్తు ఉద్యోగ భాధ్యతల పట్ల ఎంతో క్రమశిక్షణతో ఉత్తమ సేవలు అందించిన సీనియర్ లాబ్ అటెండెంట్.మహ్మద్. మహబూబ్ అలీ, అక్బరీబేగం లకు అత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహ్మద్. మహబూబ్ అలీ, అక్బరీబేగం లకు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్. వెంకట్ ప్రసంసా పత్రాలను అందజేయగా మహబుబ్ అలీని రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్.రాజేషం, సిబ్బంది అభినందించారు.

# రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఏ.ఈ.ఓ. వాహిణి



**మాద్గుల (ప్రశ్న న్యూస్)** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ విస్తరణధికారి వాహిని. ముత్తోజు అన్నారు. గణతంత్ర ధినోత్సవ సందర్భంగా మాద్గుల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి క్లస్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాణ్యత ఇస్తు రైతు అభ్యున్నతికి అధిక ప్రాధాణ్యత ఇస్తుందని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం రైతులకు మేలు జరిగే అనేక పథకాల అమలుకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పంటలపై జరిగే పరిశోధనలన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగితే రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తన సొంతాభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. పంటల సాగులో ఉత్తమ దిగుబడిని సాధిస్తున్న రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గోన్నారు.

# దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) పట్టణంలోని భద్రాద్రి జిల్లా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయని పాల్వంచ మండల ప్రెసిడెంట్ భట్టు మంజుల తెలిపారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలం స్వాతంత్రమని, వాటిని పూర్తిగా మనకు అందేలా చేసే ప్రక్రియలో భాగంగా రచించిన రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా నేడు గణతంత్ర వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీతయ్ పేట గ్రామంలో లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేతా




**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం సీతయ్ పేట గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ లో ఇచ్చిన దరఖాస్తులలో లబ్ధిదారుని ఎంపిక చేసి వారికి సంబంధించిన పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన పత్రాలను వాకి అందజేయడం జరిగిందని అందులో భాగంగా రైతు భరోసా లబ్దిదారులు 254, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 50 మందికి, కొత్త రేషన్ కార్డులు 93, ఇందిరమ్మ ఇల్లు 125 మందికి సంబంధించిన ఆరాధ పత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఏవో వెంకటేష్, ఎంపీఓ రాజేష్,ఐకెపి ఏపీఎం సునీత, ధర్పల్లి సెక్రటరీ శ్రీనివాస్, డిటి ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ ఏపీవో వినోద, ఏ ఈ ఓ లు లక్ష్మీ ప్రసన్న, స్నేహలత, సీతయ్ పేట్ కార్యదర్శి కృష్ణ కాంత్ రెడ్డి, కారోబర్ సుమన్, ధర్పల్లి సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ లొక్కిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు, అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ.మూడోసారి బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మొట్టమొదటి దేశ పండుగ ఇతని, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఢిల్లీలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నారని. ఆనాటి అమరవీరుల త్యాగ ఫలితంగా వచ్చిన భారతదేశం, నేడు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా విస్తరిస్తుందని, ఆ మహనీయుల ఆశయాలు అనుగుణంగా నేడు ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకుసుపరిపాలన అందజేస్తున్నారని తెలియజేశారు.

# ఆర్డీవో కార్యాలయం నందుగణతంత్ర దినోత్సవం వేడుకలు ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తిలోని ఆర్డీవో కార్యాలయం నందుగణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసులు వద్ద గౌరవ వందనం స్వీకరించారు.మహాత్మాగాంధీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్రానికి పోరాడిన అమరవీరుల గురించి కొనియాడారు. దేశ




ప్రజలతోపాటు ప్రధానమంత్రి మోది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ప్రత్యేక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శీనన్న సీజింగ్ దందా

- జిహెచ్ఎంసి సర్కిల్ 18 లో శీనన్న ఆడిందే ఆట పాడింది పాట
- అక్రమ సంపాదనలో ఆల్ టైం రికార్డ్ సృష్టిస్తూ అవినీతి సామ్రాట్ ల రికార్డులు బద్దలు కొడుతున్నారు
- ఏసీబీ అధికారులు అంటే ఐ డోంట్ కేర్ అంటూ మీడియా కే సవాల్ విసురుతున్నారు
- ఉన్నతాధికారుల ముందు అమాయకుడిలా నటిస్తారు
- నవ్వుకుంటూనే ఉన్న తాధికారుల చెవులలో పువ్వులు పెడుతున్నారు
- అక్రమ సంపాదనలో ఆల్ టైం రికార్డ్ సాధించే క్రమంలో పరుగులు పెడుతూ అక్రమ నిర్మాణదారుల రక్తాన్ని జలగలాగా పిలుస్తున్నారు
- బిల్డింగ్ సీజ్ చేయడం సీజ్ చేసిన వెంటనే రిలీజ్ చేయడం ఇతగాడికి వెన్నతో పెట్టిన విద్య



పర్సస్ కాఫీ షాప్ రిలీజ్ చేసుకున్న తర్వాత ఫోటో



పర్సాస్ కాఫీ షాప్‌ని సీజ్ చేసిన ఫోటో ఇది


జిహెచ్ఎంసి సర్కిల్ 18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజా శ్రీనివాస్

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి జుబ్లీహిల్స్ సర్కిల్ 18 లో ప్రభుత్వ చట్టాలన్ని అక్రమ నిర్మాణాల దారులకు చుట్టాల్లా మారిపోతున్నాయి ఏసీపీ శ్రీనివాస్ పుణ్యమా అని జుబ్లీహిల్స్ సర్కిల్ 18 కి ఎసిపి గా ఇంజా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టినప్పటినుండి అక్రమ నిర్మాణాల దారులకు ఆడిందే ఆట పాడిందే పాట గా మారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇతగాడు అక్రమ సంపాదకోసం పడుతున్న తాపత్రయం చూస్తుంటే టౌన్ ప్లానింగ్ లోని ప్రతి ఒక్క ఉద్యోగి సిగ్గుపడాల్సిందే. అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా తన విధులు సక్రమంగా నిర్వహించటంలో పనితనం చూపించటం లేదు కానీ అవినీతి అక్రమాలకు సర్కిల్ 18 ని ఓ అడ్డా లాగా మార్చబడేశాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి అనే పాఠశాలలో ఓ ఆకు ఎక్కువే చదివినట్టుంది. అందుకే తనదైన శైలిలో అవినీతికి పాల్పడుతూ వ్యవస్థనే అపహస్యం చేస్తున్నారు. అక్రమ నిర్మాణ దారుల నుండి డబ్బులు ఎలా రాబట్టాలో ఇతగాడికి



సీజ్ చేసిన గంటల వ్యవధిలోనే రిలీజ్ చేసుకొని లాలాస్ రెస్టారెంట్‌ని నడుపుతున్నా ఫోటో ఇది

తెలిసినంతగా జిహెచ్ఎంసి లోని టౌన్ ప్లానింగ్ విభాగం లో మరెవరికి తెలియదంటే అతి శయోక్తి కాదు. అవినీతిని మూడో కంటికి కనిపించకుండా పనులను చక్కబెట్టడంలో ఇతనికి ఇతనే దిట్ట అన్న విమర్శలు లేకపోలేదు. సర్కిల్ 18 పరిధిలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 టీవీ9 ఛానల్ వెనుక వైపు ఉన్న రోడ్లో ఈ మధ్యనే పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి అన్ననెపంతో రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని సెట్ బాక్స్ మెయింటెన్ చెయ్యకుండా రోడ్ ఎఫెక్ట్ ఏరియాను కూడా వదలకుండా జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కుతూ పూర్తి భవనాన్ని కమర్షియల్ గా మారుస్తున్న అక్రమ నిర్మాణాన్ని హడావుడిగా సీజ్ చేశారు. ఈ బిల్డింగ్ సీజింగ్ తతంగమంతా ఓ సినిమా షూటింగ్ల తయారైంది సర్కిల్ 18 ఎసిపి కమర్షియల్ గా మారుస్తున్న బిల్డింగ్ ని సీజ్ చేయడం సీజ్ చేసిన భవనం ముందు పోలీసులను పెట్టుకొని మరి ఫోటోలు దిగడం ఫోటోలు దిగిన వెంటనే బిల్డింగ్ సీజ్ చేసినట్టు ఉన్నతాధికారులకు చెప్పడం అంతా నిమిషాలలో జరిగిపోయింది కొసమెరుపు ఏంటంటే ఏసీపీ వెళ్లిపోయిన వెంటనే అంటే జస్ట్ పదే పది నిమిషాలు తరువాత అక్రమ నిర్మాణదారుడు సీజ్ చేసిన ఫ్లెక్సీ ను చింపేసి చెత్తబుట్టలో వేయడం అంతా ఓ గంటలోపు జరిగిపోయింది. ఏసీపి సార్ ఆశీర్వాదం అక్రమణదారుడికి ఏ రేంజ్ లో ఉందో ఇట్టే అర్థమయిపోయింది అందరికి ఈ సంఘటన తో. జిహెచ్ఎంసి సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డింగ్ సీజ్ చేశారన్న విషయాన్ని తెలుసుకొని సీజ్ చేసిన భవనం దగ్గరికి వెళ్లిన మీడియా ప్రతినిధులకి సీజ్ చేసిన భవనం వద్ద సీజ్ చేసిన ఆనవాళ్లు ఎంతకీ దొరకపోవడంతో స్థానికులనందరినీ అడిగి తెలుసుకుంటే టౌన్ ప్లానింగ్ వాళ్లు వచ్చారు సీజ్ చేశారు ఫోటో దిగారు ఫోటో దిగిన వెంటనే సీజ్ చేసినటువంటి ఫ్లెక్సీని చింపి చెత్తబుట్టలో పారేసారని అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు అంటేనే మీకు తెలియనిది ఏముంది అంటూ మీడియా వాళ్లతో టౌన్ ప్లానింగ్ గురించి అపహాస్యం చేసుకుంటూ స్థానికుల వంతు అయింది. ఈ సీజింగ్ వ్యవహారం పట్ల ఏసీపి ఇంజ శ్రీనివాస్ నీ పలుమార్లు సంప్రదించగా మేం సీజ్ చేసినట్టు మా దగ్గర ఫోటో ఉంది కదా అది మాకు సరిపోతుంది. సీజ్ చేసిన భవనాన్ని మళ్లీ రిలీజ్ చేశారు సార్ అంటే అది నా డ్యూటీ కాదు సీజ్ చేసినట్టు ఫోటో దిగడం వారికి నా పని సీజ్ చేసినట్టు ఉన్నతాధికార దృష్టిలో అధికారిక రికార్డులలో చూపించడం నా పని అక్రమ నిర్మాణదారుడు అక్కడ ఏం చేసుకుంటే నేనేం చేయాలి అంటూ మీడియాపై దురుసుగా మాట్లాడడం ఏసీపీ వంతు అయింది. ఈ బిల్డింగ్ సీజింగ్ విషయంలో ఏసీపీ ఇంజా శ్రీనివాస్ ప్రదర్శించిన ప్రదర్శనకు హాట్సాఫ్ చెప్పాల్సిందే మరి. అంత ఘటికుడు అవినీతిలో ఇతగాడు అంతో స్థానికులు ముక్కున వేలేసుకున్నారు మరి. ఓ బిల్డింగ్ ని అధికారులు సీజ్ చేశారంటే అది అక్రమం అని కన్ ఫార్మ్ చేసుకున్నాక యాక్షన్ లోకి దిగుతారు. మరి ఇప్పుడు ఈ బిల్డింగ్ విషయంలో సీజ్ చేసిన తర్వాత అక్రమ



లాలాస్ రెస్టారెంట్ ని సీజ్ చేసిన ఫోటో ఇది

నిర్మాణదారుడు సీజ్ చేసిన ఫ్లెక్సీలను తొలగించి భావన నిర్మాణ పనులు బహిరంగంగా నిర్వహిస్తున్నా సీజ్ చేసిన అధికారి ఎందుకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.? సీజ్ చేశా నా పని ఇంతవరకే అంటూ పట్టించుకోక పోవటం ఏంటి.? సీజ్ చేసిన బిల్డింగ్ లో పనులు నిర్వహించటం ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధం.ఈ అంశం చాలా సీరియస్ గా తీసుకోవాలి కాని పదిహేను రోజులవుతున్నా అధికారులలో చలనం లేదు. సీజ్ చేసే సమయంలో పోలీసులతో అధికారులు సీజ్ చేసినట్టు ఫ్లెక్సీ పెట్టి పొటోలు దిగి వాటిని పై అధికారులకు పంపి తమ పని అయిపోయిందని వదిలేశారు. సీజ్ చేసిన భవనంలో అక్రమంగా పనులు నిర్వహిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించవలసిన బాధ్యత ఏసీపి మరి ఎందుకు ఏసిపి శ్రీనివాస్ అలా చేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## టౌన్ ప్లానింగ్ ఏసిపిల అవినీతి దందాలు

సీజింగ్ దందాలో జుబ్లీహిల్స్ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజా శ్రీనివాస్ ఆరితేరారు. సీజింగ్ నే తన అక్రమ సంపాదనకు నిచ్చెనగా మార్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాధులు వచ్చిన భవనాలను సీజ్ చేయటం వారి నుండి లక్షలలో వసూళ్ళు చేసుకోవటం ఆ తర్వాత సిజ్ చేసీన భవనంలో పనులు చేస్తున్నా పట్టించుకోక పోవటం ఇతని స్టైల్. ఎవరైనా సీజ్ చేసిన బిల్డింగ్ లో పనులు జరుగుతున్నాయి అని చెపితే మళ్ళీ యాక్షన్ తీసుకుంటాం అంటూ కాలాయాపన చేయటం ఇతనికే చెల్లింది. సీజ్ చేసిన బిల్డింగ్ లో పనులు నిర్వహించటం అంటే జిహెచ్ఎంసి కమీషనర్ ఆదేశాలను దిక్కరించటమె. కమీషనర్ ఆదేశాలు దిక్కరణ జరుగుతుంటే ఎసిపి మాత్రం అదేమి పట్టనట్టు వ్యవహరిస్తూ అవినీతి సంపాదనతో ఎంజాయ్ చేస్తున్నారు. బిల్డింగ్ లు సీజ్ చేయటం,ఆ వివరాలు పై అధికారులకు పంపటం,మళ్ళీ ఇక్కడ యాజమాన్యాల వద్ద వసూళ్ళు చేసుకోవటం,ఆ తర్వాత సీజ్ చేసిన బిల్డింగ్ ని పట్టించుకోక పోవటం ఇలా సాగుతుంది ఇతని అక్రమ దందా.

## సీజింగ్ అక్రమ దందాలో మరో బిల్డింగ్ కదా..

ఏసీపీ శ్రీనివాస్ సీజింగ్ దందాలో మరో బిల్డింగ్ కదా జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 92 లో లాలాస్ పేరుతో నడుస్తున్న రెస్టారెంట్ ని దానికి ఆనుకొని పర్సాస్ అనే పేరుతో ఓపెనింగ్ కి సిద్ధంగా ఉన్న ఒక కాఫీ షాప్ సంబంధించి స్టేట్ విజిలెన్స్ లో ఏసిపి శ్రీనివాస్ పై విజిలెన్స్ కేసు నమోదు అయింది. విజిలెన్స్ అధికారులకు సీజ్ చేసినట్టు చూపించడానికి 03/12/2024 రోజున రెండు హోటల్స్ ను సీజ్ చేశారు. స్టేట్ విజిలెన్స్ అధికారులను బురిడీ ఫీలింగ్ డ్రామా చేశారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ సర్కిల్ 18 అనే హోదాలో రెండు రెస్టారెంట్లను సీజ్ చేశారు. కానీ సీజ్ చేసిన మరుసటి రోజు ఖైరతాబాద్ లోని జిహెచ్ఎంసి కార్యాలయానికి అక్రమ నిర్మాణదారులు చేరుకొని ఏసీపీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ఇంకేముంది ముట్టాల్సిన ముడుపులు అందాయి అనుకుంటా అక్రమ నిర్మాణదారులు ఏసీపీ శ్రీనివాస్ అంటించినటువంటి సీజింగ్ స్టిక్కర్లను సీజింగ్ కి


రోడ్ నెంబర్ 3 లో ఉన్న బిల్డింగ్ ఫీజ్ చేసిన ఫోటో ఇది

ఉపయోగించిన తాళాలను తొలగించి యదేచ్ఛగా రెస్టారెంట్ ని నడుపుకుంటున్నారు.

## రోడ్ నెంబర్ 3 సీజింగ్ బిల్డింగ్ లో ఏం జరిగింది

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3 సీజింగ్ చేసిన బిల్డింగ్ విషయంలో అసలేం జరిగిందంటే గతంలో ఖైరతాబాద్ సర్కిల్లో ఏసీపీగా పనిచేసి రిటైర్డ్ అయినా ఓ టౌన్ ప్లానింగ్ ఎసిపి 30 లక్షలు ఏసీపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణదారుడు వద్ద తీసుకున్నట్లు సమాచారం.

అయితే ఆ మాజీ అధికారి ప్రస్తుత సర్కిల్ 18 ఇంజ శ్రీనివాస్ మధ్య డబ్బుల పంపకాలలో మనస్పర్ధలు ఏర్పడడంతో ఫిర్యాదులు అందాయన్న నేపంతో హడావుడిగా వెళ్లి అక్రమ భవనాన్ని ఎసిపి శ్రీనివాస్ సీజ్ చేశారు. సీజ్ చేయగానే మాజీ అధికారి, ఇంటి ఓనర్ లు ప్రస్తుత ఎసిపి తో ఓ అవగాహన కు వచ్చారు. అందుకే సీజింగ్ తొలగించి పనులు చేస్తున్నా ఫిర్యాదులు వచ్చిన ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి లోని ఉన్నతాధికారులందరూ సర్కిల్ 18 పై ప్రత్యేక దృష్టి సారించి సర్కిల్లోని టౌన్ ప్లానింగ్ అధికారులను సరైన క్రమశిక్షణలో పెట్టి జిహెచ్ఎంసి పరువు మూసిలో కలవకుండా తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.


బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 3 సీజ్ చేసిన తర్వాత రిలీజ్ చేసుకున్న బిల్డింగ్ ఫోటో ఇది

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588